# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 26 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 83/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ఉదయాన్నే ఇది తాగితే మధుమేహం పరార్..



## విడదల రజిని రూ.5 కోట్లు డిమాండు చేశారు..

- లేకపోతే క్రషర్ మూయించేస్తానని బెదిరించారు
- అది జరిగిన 6 రోజుల్లోనే స్టోన్ క్రషర్‌లో సోదాలు
- విజిలెన్స్ డీజీ అనుమతి లేకుండానే ఆర్‌వీఈవో జాషువా తనిఖీలు
- రజని మరిది గోపి రిమాండు రిపోర్టులో పేర్కొన్న ఏసీబీ

'నా నియోజకవర్గంలో మీ క్రషర్ నడవాలంటే రూ.5 కోట్లు ఇవ్వండి. లేదంటే దాన్ని మూయించేస్తా. మిమ్మల్ని చంపించేస్తా' అంటూ వైకాపా నాయకురాలు, నాటి చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజని.. పల్నాడు జిల్లా యడ్లపాడులోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని తీవ్రంగా బెదిరించారని ఏసీబీ తేల్చింది.

**అమరావతి:** 'నా నియోజకవర్గంలో మీ క్రషర్ నడవాలంటే రూ.5 కోట్లు ఇవ్వండి. లేదంటే దాన్ని మూ యించేస్తా. మిమ్మల్ని చంపిం చేస్తా' అంటూ వైకాపా నాయకురాలు, నాటి చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజని.. పల్నాడు జిల్లా యడ్లపాడులోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని తీవ్రంగా బెదిరించారని ఏసీబీ తేల్చింది. ఈ క్రషర్ భాగస్వాముల్లో ఒకరైన ఎన్.చలపతిరావును 20 20 సెప్టెంబరు 4న తన కార్యాలయానికి పిలిపించిన రజిని.. తాను అడిగినంత డబ్బు ఇవ్వకపోతే తీవ్ర పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందంటూ ఆమె పీఏ రామకృష్ణతో హెచ్చరించారని నిర్ధారించింది. ఈ సంఘటన జరిగిన ఆరు రోజుల్లోనే పదో తేదీన గుంటూరు జిల్లా అప్పటి ఆర్‌వీఈవో పల్లె జాషువా ఈ క్రషర్‌లో తనిఖీలు చేసి యాజమాన్యంపై ఒత్తిడి పెంచారని

..2వ పేజీలో



### ఆర్బీఐ 2025 ఆర్థిక సంవత్సరంలో ఎన్ని టన్నుల బంగారం కొనుగోలు చేసిందో తెలుసా?

RBI Gold Reserve: అమెరికా ట్రెజరీ బాండ్లకు డిమాండ్ తగ్గుతున్న దృష్ట్యా, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోలుపై ఎక్కువ దృష్టి సారిస్తున్నాయని నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని కేంద్ర బ్యాంకులు యూఎస్ ట్రెజరీపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, బంగారు నిల్వలను ఆర్బీఐ..

RBI Gold Reserve: బంగారం ధరలు రికార్డు స్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో 2025 ఆర్థిక సంవత్సరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) 57.5 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. ఈ విధంగా ప్రపంచ మార్కెట్లో కొనసాగుతున్న అస్థిరత మధ్య రిజర్వ్ బ్యాంక్ తన సురక్షిత ఆస్తుల మొత్తాన్ని పెంచుకుంది. 2017 తర్వాత ఆర్‌బిఐ ఒక సంవత్సరంలో ఇంత ఎక్కువ బంగారాన్ని కొనుగోలు చేయడం ఇది రెండోసారి.

**మార్చి 2025 వరకు ఆర్‌బిఐ వద్ద బంగారం ఎంత? ...** భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, US డాలర్‌లో హెచ్చుతగ్గులు, US ప్రభుత్వ బాండ్ల పతనం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనేక కేంద్ర బ్యాంకులు భవిష్యత్తులో ఎటువంటి ప్రమాద పరిస్థితిని నివారించడానికి తమ బంగారు నిల్వలను పెంచుకోవడం అవసరమని భావించడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. కొత్త డేటా ప్రకారం.. మార్చి 2025 నాటికి రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న బంగారం మొత్తం 879.6

..2వ పేజీలో

## అమరావతి అక్షయపాత్ర

ప్రధానికి వివరించిన సీఎం చంద్రబాబు.... పునఃప్రారంభానికి రావాలని మోదీకి ఆహ్వానం

- రాజధాని నిర్మాణంపై ప్రజెంటేషన్
- తన ఆలోచనలను పంచుకున్న ప్రధాని..
- పచ్చదనం విస్తరణకు పెద్దపీట వేయాలని సూచన
- ప్రపంచస్థాయి రాజధాని నిర్మిస్తామన్న సీఎం
- ఉగ్రవాద నిర్మూలన చర్యలకు సంపూర్ణ మద్దతు

ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీతో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. రాజధాని అమరావతి పనులను ప్రారంభించడానికి రావాలంటూ ఆహ్వానం పలికారు.



**దిల్లీ :** ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీతో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. రాజధాని అమరావతి పనులను ప్రారంభించడానికి రావాలంటూ ఆహ్వానం పలికారు. శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు లోక కల్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసానికి చేరుకున్న చంద్రబాబు ఆయనతో 1.15 గంటల పాటు సమావేశమయ్యారు. అమరావతి పునఃప్రారంభం-2025తో కూడిన ఆహ్వాన పత్రాన్ని సమర్పించి రాష్ట్ర రాజధానిని భవిష్యత్తు అవసరాలు తీర్చే నగరంగా ఎలా తీర్చిదిద్దనున్నదీ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అమరావతిని రాష్ట్రంలోని 26 జిల్లాలవాసుల అవసరాలు తీర్చే నగరంగా తీర్చిదిద్దనున్నామని వివరించారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించే అక్షయపాత్రలా తయారు చేయాలన్నది ముఖ్య ఉద్దేశమని చెప్పారు. 2015 అక్టోబరులో ప్రధాని చేతులమీదుగా శంకుస్థాపన చేసుకున్న రాజధాని నిర్మాణం తదనంతర పరిణామాల కారణంగా ఎలా నిలిచిపోయిందీ వివరించారు. ఇప్పుడు కేంద్రం అందిస్తున్న ఆర్థిక చేయూతతో ఎలా పునఃప్రారంభించబోతున్నట్లు వివరించారు. పర్యావరణం, పౌరజీవనం మధ్య సమతౌల్యం పాటిస్తూ రూపొందించిన మాస్టర్‌ప్లాన్ గురించి ప్రధానికి వివరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ తన ఆలోచనలను పంచుకున్నారు. రాజధాని ప్రాంతంలో పచ్చదనం విస్తరణ కోసం జపాన్‌లో అనుసరిస్తున్న మియావాకి విధానం గురించి చెప్పారు. వేగంగా పచ్చదనం విస్తరింపజేయడానికి ఈ విధానం బాగా ఉపయోగపడుతుందని సూచించారు. వాటన్నింటినీ ఆచరణలో పెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానికి హామీ ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు పురోగతి గురించి ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఆర్థిక ప్యాకేజీ ప్రకటించిన తర్వాత విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తి పుంజుకొని క్రమంగా పట్టాలెక్కుతోందని వివరించారు. రైల్వేజోన్ ప్రధాన కార్యాలయ నిర్మాణం, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వపరంగా మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు చెప్పారు. బీపీసీఎల్-ఆరామ్‌కోల భాగస్వామ్యంతో ఏర్పాటు చేయబోయే ఈ రిఫైనరీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ఎలా సానుకూల ప్రభావం చూపబోయేదీ చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానిని కలిసిన వెంటనే పహల్గాం ఉగ్రవాద దాడి గురించి మాట్లాడారు. ఆ దుర్ఘటన అనంతరం తీసుకున్న చర్యలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ దుర్ఘటనలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఆ కుటుంబాలకు ప్రభుత్వపరంగా అండగా నిలిచినట్లు వివరించారు. దేశభద్రత విషయంలో కేంద్ర

..2వ పేజీలో



## కూటమి నేతలమంతా మనస్ఫూర్తిగా.... కలిసి పనిచేస్తున్నాం..!!

'ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం.. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుందని నిరూపిస్తున్నాం.

పిఠాపురంలో సామాజిక వైద్యశాలను 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు శంకుస్థాపన

- మోదీ, చంద్రబాబు నేతృత్వంలో ప్రగతి పథంలో రాష్ట్రం
- ఆర్థిక ఇబ్బందులను తట్టుకుని మరీ హామీలు నెరవేరుస్తున్నాం..
- అభివృద్ధి, ప్రజాసంక్షేమంతో ముందుకెళ్తున్నాం
- రైతులకు వ్యవసాయ యంత్రాలు, మహిళలకు కుట్టు మిషన్లు అందజేత
- శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే చర్యలు ఉంటాయి
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

..2వ పేజీలో



**కాకినాడ :** 'ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం..ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుందని నిరూపిస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులను తట్టుకుని మరీ హామీలు నెరవేరుస్తున్నాం..అభివృద్ధి, ప్రజాసంక్షేమంతో ముందుకెళ్తున్నాం' అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో శుక్రవారం పర్యటించిన ఆయన ఉప్పాడలో తితిదే కల్యాణ మండపం, గొల్లప్రోలు, చేబ్రోలులో సీతారామస్వామి ఆలయ రథశాల, ప్రాకార మండపాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రైతులకు వ్యవసాయ యంత్రాలు, మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. పిఠాపురంలో సామాజిక వైద్యశాలను 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ తెదేపా నేత వర్మ, భాజపా, జనసేన నేతలమంతా మనస్ఫూర్తిగా ప్రభుత్వంలో కలిసి పనిచేస్తున్నామన్నారు. శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే పార్టీలతో సంబంధం లేకుండా చర్యలు ఉంటాయని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గంలో గత 9 నెలల్లో రూ.100 కోట్లపైగా విలువైన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేశామని పవన్‌కల్యాణ్ తెలిపారు. పిఠాపురం 30 పడకల సామాజిక ఆసుపత్రిని రూ.34 కోట్లతో 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా మార్చేందుకు శంకుస్థాపన చేశామన్నారు. యు.కొత్తపల్లిలో



## మరోసారి పాక్‌ను ఓడించాలి

ప్రధాని మోదీ... ఇందిరను ఆదర్శంగా తీసుకోవాలి

పహల్గాం ఉగ్రదాడి హేయమైన చర్య: సీఎం రేవంత్‌రెడ్డి

పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ

**హైదరాబాద్ :** పహల్గాంలో పర్యాటకులపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిని ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకొని మరోసారి పాకిస్థాన్‌ని ఓడించాలని, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ని భారత్‌లో కలపాలని ప్రధాని మోదీకి సూచించారు. ఉగ్రవాదుల దాడిలో మరణించినవారికి నివాళిగా, బాధితులకు సంతాప సూచకంగా హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు శుక్రవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. 'ఇది భావోద్వేగమైన సందర్భం. దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేస్తున్నా' అని అన్నారు. భారత్.. ప్రశాంతంగా అభివృద్ధి పథంలో వెళ్తుండటాన్ని జీర్ణించుకోలేక దేశంలోకి చొచ్చుకుని వచ్చి పర్యాటకుల

# అమరావతి అక్షయపాత్ర

**(మొదటిపేజి తరువాయి)** ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. చంద్రబాబు వెంట కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. గతంలో ప్రధానిని కలిసినప్పుడు వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని బహూకరించడం, శాలువాతో గౌరవించడం వంటివి చంద్రబాబు సంప్రదాయంగా పాటించేవారు. పహల్గాంలో ఉగ్ర దాడి నేపథ్యంలో ఈసారి వాటికి దూరంగా ఉన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, తెలుగు దేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు

**అమరావతి అభివృద్ధిలో కొత్త అధ్యాయం: - ఎక్స్‌లో వివరించిన చంద్రబాబు**

అమరావతి అభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభం కానుందని ప్రధానమంత్రితో భేటీ అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్'లో పేర్కొన్నారు. "అమరావతి పునఃప్రారంభం కాబోతోంది. మన ప్రజారాజధాని నిర్మాణం అతి త్వరలో ప్రారంభమవుతోంది. రాష్ట్ర భవిష్యత్తులో ఇదో మైలురాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభించడానికి రాష్ట్ర ప్రజల తరఫున ప్రధానమంత్రిని ఆహ్వానించాను" అని పేర్కొన్నారు.

**రాయలసీమలో డిఫెన్స్, ఏరోస్పేస్, ఆటోమొబైల్..** ప్రతి విషయంలో రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటున్నందుకు సీఎం చంద్రబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాయలసీమలో కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌లు, డ్రోన్‌సిటీ అభివృద్ధి ప్రణాళికల గురించి ప్రధానికి వివరించి వాటికి తగిన సాయం చేయాలని కోరారు. ఈ ప్రాంతంలో డిఫెన్స్, ఏరోస్పేస్, ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు సంబంధించిన ప్రణాళికలను ప్రధానికి వివరించి కేంద్రం మద్దతు కోరారు. రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలానికి రావాలని ప్రధానిని ప్రత్యేకంగా ఆహ్వానించారు.

### కూటమి నేతలమంతా మనస్ఫూర్తిగా

## కలిసి పనిచేస్తున్నాం

రూ.2 కోట్లతో తితిదే కల్యాణ మండపం, గొల్లప్రోలులో 150 ఏళ్ల చరిత్ర ఉన్న సీతారామస్వామి దేవస్థానంలో మందిరం, రథశాలకు రూ.48 లక్షలు, చేబ్రోలులో రూ.1.32 కోట్లతో చేపట్టిన సీతారామస్వామి ఆలయ ప్రాకార మండప పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ వర్గాల మహిళల ఆర్థికాభివృద్ధికి ఉచిత దర్జీ శిక్షణ ప్రారంభించిందని..పిఠాపురం నియోజకవర్గంలో 3,456 మందికి రూ.8.64 కోట్ల విలువైన కుట్టుమిషన్లు పంపిణీ చేశామన్నారు. 2వేల టార్పాలిన్లు రైతులకు ఉచితంగా ఇచ్చామన్నారు. 50 శాతం రాయితీపై 103 రొటోవేటర్లు, పవర్ టిల్లర్లు, స్ప్రేయర్లు అందజేశామని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద నియోజకవర్గంలో రూ.18.02 కోట్ల విలువైన 31 కి.మీ. పొడవైన 276 సీసీ రోడ్లు.. రూ.3 కోట్లతో 5కి.మీ. బీటీ రోడ్లు.. రూ.8.68 కోట్లతో 431 గోకులాలు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, జగ్గంపేట, కాకినాడ గ్రామీణం ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, పంతం నానాజీ, ఎమ్మెల్సీలు పి.హరిప్రసాద్, కర్రి పద్మశ్రీ, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, కుడా ఛైర్మన్ తుమ్మల బాబు, పౌరసరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, మాజీ ఎమ్మెల్యేలు ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ, పెండెం దొరబాబు, భాజపా ఇన్‌ఛార్జి కృష్ణంరాజు, జనసేన ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మరోసారి పాక్‌ను ఓడించాలి

**(మొదటిపేజి తరువాయి)** ప్రాణాలు తీయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. రాజకీయాలకు, పార్టీల సిద్ధాంతాలకు అతీతంగా అంతా ఏకమై ఉగ్రవాదంపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో కేంద్రానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ రాష్ట్ర



ప్రభుత్వం తరఫున వేల మందితో ర్యాలీ చేపట్టామని చెప్పారు. "అందరం ఏకమై ఉగ్రవాదాన్ని అంతమొందించి ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నా. ఆయా కుటుంబాలకు అండగా నిలబడతాం. 1967, 1971లలో ఉగ్రవాదులు ఇలాంటి దాడులే చేస్తే ఇందిరాగాంధీ దీటైన జవాబు ఇచ్చారు. ఆ సందర్భంలో ఇందిరాగాంధీని వాజ్‌పేయి దుర్గామాతతో పోల్చారు. దుర్గామాత భక్తులుగా ప్రధాని మోదీ... ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకోవాలి. కోట్లాది భారతీయులంతా మీకు(మోదీకి) మద్దతుగా ఉన్నారు. మరోసారి పాకిస్థాన్‌ని ఓడించాలి. ఆ దేశాన్ని రెండు ముక్కలు చేయాలి. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ని భారత్‌లో కలపాలి" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**హాజరైన 100 దేశాల ప్రతినిధులు..** పీపుల్స్ ప్లాజా నుంచి మొదలైన ర్యాలీలో యువకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. జాతీయ జెండా పట్టుకొని పాకిస్థాన్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముస్లింలు నలుపు రంగు రిబ్బన్‌లు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'భారత్ సమ్మిట్'లో పాల్గొనడానికి వచ్చిన సుమారు 100 దేశాల ప్రతినిధులు కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. పాల్గొన్న ప్రజలంతా ఇందిరాగాంధీ విగ్రహం వద్ద సెల్‌ఫోన్‌లో లైట్లు వెలిగించి తమ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత, విదేశాంగ శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, ఎంఐఎం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, సీఎస్ శాంతికుమారి, ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, దానం నాగేందర్, ఎమ్మెల్సీ విజయశాంతి, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, కాంగ్రెస్ నేతలు జగ్గారెడ్డి, వి.హనుమంతరావు, మధుయాస్కీ గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, శాప్ ఛైర్మన్ శివసేనారెడ్డి సహా పలువురు పాల్గొన్నారు.

### ఆర్బీఐ 2025 ఆర్థిక సంవత్సరంలో ఎన్ని టన్నుల బంగారం

## కొనుగోలు చేసిందో తెలుసా?

**(మొదటిపేజి తరువాయి)**

టన్నులకు చేరుకుంది. గత సంవత్సరం ఇదే కాలంలో ఇది 822.1 టన్నులు.

ET **నివేదిక ప్రకారం..** 2021-22లో RBI 66 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. దీని తరువాత FY23, FY24 లలో వరుసగా 35 టన్నులు, 27 టన్నుల బంగారం కొనుగోలు జరిగింది. ముఖ్యంగా నవంబర్ 2024లో డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత డాలర్‌లో చాలా అస్థిరతలు ఏర్పడ్డాయి. ఇది బంగారానికి డిమాండ్‌ను పెంచింది. అమెరికా ట్రెజరీ బాండ్లకు డిమాండ్ తగ్గుతున్న దృష్ట్యా, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోలుపై ఎక్కువ దృష్టి సారిస్తున్నాయని నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని కేంద్ర బ్యాంకులు యూఎస్ ట్రెజరీపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, బంగారు నిల్వలను పెంచుతున్నాయని నువామా కరెన్సీ, వస్తువుల విభాగాధిపతి సజల్ గుప్తా అన్నారు.

**ఫారెక్స్ నిల్వల్లో బంగారం వాటా పెరిగింది:** భారతదేశ విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటా గత సంవత్సరం 8.7 శాతంగా ఉండగా, 2025 ఏప్రిల్ 11 నాటికి 11.8 శాతానికి పెరిగింది. ఈ కాలంలో బంగారం ధరలు 30 శాతానికి పైగా పెరగడంతో రిజర్వ్ బ్యాంక్ తన పెరిగిన బంగారు నిల్వల నుండి ప్రయోజనం పొందింది

## పహల్గామ్ ఉగ్రదాడి ఎఫెక్ట్..

### ఆగిపోయిన రాజస్థాన్ యువకుడి పెళ్లి!

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగానే అట్టారి-వాఘా సరిహద్దును మూసివేయడం.



ప్రభుత్వం విధించిన ఈ ఆంక్షతో నిశ్చితార్థం వరకు వచ్చిన రాజస్థాన్‌కు చెందిన సైతాన్‌సింగ్ అనే వ్యక్తి పెళ్లి ఆగిపోయింది. వివరాల్లోకి వెళితే.. రాజస్థాన్‌కు చెందిన సైతాన్‌సింగ్ అనే వ్యక్తికి పాకిస్థాన్ చెందిన యువతితో కుటుంబ సభ్యులు పెళ్లి నిశ్చయించారు. ఇక పెళ్లి దగ్గర పడుతుండడంతో పెళ్లి పనులు కూడా చేపట్టారు. దాదాపు పెళ్లికి అన్ని ఏర్పాట్లు చేసేశారు. పెళ్లి పనుల నిమిత్తం పెళ్లి కొడుకు బంధువులు కొంత మంది పాకిస్థాన్‌లోని పెళ్లి కూతురు ఇంటికి వెళ్లారు. అయితే ఇంకొన్ని రోజుల్లో పెళ్లి జరగాల్సి ఉంది. అయితే ఇంతలోనే పహల్గాంలో ఉగ్రదాడి జరిగింది. ఈ మారణహోమంలో 28 మంది అమాయ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. దీంతో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ ప్రభుత్వం ఐదు కఠిన నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగానే అట్టారి-వాఘా సరిహద్దును భారత్ మూసివేసింది. దీంతో పాక్-భారత్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో నిశ్చితార్థం దాకా వచ్చిన సైతాన్ సింగ్ వివాహం నిలిచిపోయింది. అయితే తన పెళ్లి ఆగిపోవడంపై వరుడు సైతాన్ సింగ్ %ూచీ×%తో మాట్లాడుతూ ఇలా అన్నారు. ఉగ్రవాదులు చేసింది తప్పు.. దురదృష్టకర దాడి భారతదేశంలోని అనేక మంది అమాయక పౌరుల జీవితాలతో తమ కుటుంబాన్ని ప్రభావితం చేసిందన్నారు. పాక్ వ్యతిరేకంగా భారత్ తీసుకున్న నిర్ణయంతో సరిహద్దులు మూసివేశారు. దీంతో మేం ఇప్పుడు పాకిస్థాన్‌కు వెళ్లలేకపోతున్నాం. ఇప్పుడు ఏమి జరుగుతుందో చూడాలి మరి అన్నారు.

# విడదల రజిని రూ.5 కోట్లు డిమాండు చేశారు..

**(మొదటిపేజి తరువాయి)** పేర్కొంది. 'ఎమ్మెల్యే చెప్పినట్లుగా ఆమెతో సెటిల్ చేసుకోండి. లేదంటే క్వారీపై కేసు పెట్టిస్తా. వ్యతిరేకంగా నివేదిక పంపించి రూ.50 కోట్లు జరిమానా విధిస్తా' అంటూ జాషువా బెదిరించారని వెల్లడించింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో క్రషర్ యాజమాన్యం రజినికి రూ.2 కోట్లు, ఆమె మరిది గోపి, ఆర్‌వీఈవో జాషువాకు రూ.10 లక్షల చొప్పున చెల్లించారని పేర్కొంది. క్రషర్ యజమానిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన కేసులో మూడో నిందితుడిగా ఉన్న విడదల గోపి రిమాండ్ రిపోర్టును ఏసీబీ అధికారులు.. ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానానికి సమర్పించారు. ఇప్పటివరకూ దర్యాప్తులో గుర్తించిన అంశాలు, సాక్షుల వాంగ్మూలాలను ఇందులో పొందుపరిచారు. ప్రధానాంశాలివి. ప్రభుత్వ ఉత్తర్వులు, ఆర్‌వీఈవో జాబ్‌ఛార్ట్ ప్రకారం.. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎక్కడైనా తనిఖీలు చేపట్టాలంటే శాఖ డైరెక్టర్ జనరల్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి. తనిఖీలో గుర్తించిన అంశాలతో నివేదిక సమర్పించాలి. అయితే అప్పట్లో ఆర్‌వీఈవోగా ఉన్న జాషువా మాత్రం.. విజిలెన్స్ డీజీని అనుమతే అడగలేదు. గనులు, రెవెన్యూ శాఖాధికారులను పిలిపించి శ్రీలక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్‌లో ఆయన సొంతంగా సోదాలు చేయించారు. తర్వాత కూడా తనిఖీలపై విజిలెన్స్



డీజీకి నివేదిక సమర్పించలేదు. వీటి గురించి రికార్డుల్లోనూ ఎక్కడా ప్రస్తావించలేదు. జాషువా ఆదేశాలతోనే తామంతా తనిఖీల్లో పాల్గొన్నామని.. తర్వాత విచారణ ఏమైందో తెలీదని అప్పట్లో ఈ తనిఖీల్లో పాల్గొన్న మిగతా అధికారులు వాంగ్మూలమిచ్చారు. శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్స్‌ను మూసేయించాలంటూ అప్పటి గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌ను తొలుత రజిని ఆదేశించారు. ఆయన నిరాకరించటంతో బెదిరించారు. ఆ తర్వాత జాషువాను ముందుపెట్టి విజిలెన్స్‌తో దాడులు చేయించారు. గోపికి రూ.2 కోట్లు డబ్బులిచ్చి.. రజినికి ఫోన్‌లో చెప్పారు ఎమ్మెల్యేతో సెటిల్ చేసుకోవాలని, ఆమె అడిగినంత డబ్బు ఇవ్వాలంటూ జాషువా.. స్టోన్‌క్రషర్ యాజమాన్యంపై పదేపదే ఒత్తిడి చేయటంతో తప్పనిసరి పరిస్థితుల్లో వారు రూ.2.20 కోట్లు చెల్లించేందుకు అంగీకరించారు. 2021 ఏప్రిల్ 4వ తేదీ రాత్రి రజిని మరిది గోపిని పురుషోత్తపట్నంలోని ఆయన నివాసంలో కలిసి రూ.2 కోట్లు ఇచ్చారు. డబ్బులిచ్చిన విషయం గోపి ఫోన్ నుంచే రజినికి చెప్పారు. రెండు రోజుల తర్వాత గుంటూరులోని జాషువా నివాసానికి వెళ్లి ఆయనకు రూ.10 లక్షలు, గోపి నివాసం సమీపానికి వెళ్లి ఆయనకు రూ.10 లక్షలు అందజేశారు.

# భారత్‌తో యుద్ధం..

### పాక్ ప్రజలు ఏమనుకుంటున్నారో మీరే చూడండి

**జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఘోరమైన ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం, పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ముఖ్యంగా ఈ దాడి వెనక పాక్ హస్తం ఉందని స్పష్టమైన ఆధారాలు లభ్యం కావడంతో భారత ప్రభుత్వం ఇప్పటికే పాక్ పై దౌత్య పరంగా యుద్ధం ప్రకటించింది.**

పహల్గామ్ దాడి వెనక పాక్ హస్తం ఉందని ఇంటెలిజెన్స్ నివేదికలు తేల్చి చెబుతున్నాయి. దాడిపై పాకిస్తాన్ ప్రభుత్వం స్పందించిన తీరు కూడా పహల్గామ్ అటాక్ వెనక దాయాది దేశం ఉందని తెలుస్తోంది. దీంతో భారత ప్రభుత్వం ఇప్పటికే పాక్ పై తీవ్ర ఆంక్షలు విధించింది. సింధు జలాల ఒప్పందం రద్దు, వీసా సేవలతో పాటు దౌత్య సంబంధాలను నిలిపివేస్తున్నామంటూ భారత ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఇప్పటికే పలు సమస్యలతో సతమతమవుతోన్న పాక్ కు భారత ప్రభుత్వ ఆంక్షలు, నిబంధనలతో పాక్ కు మరిన్ని సమస్యలు తప్పవని నిపుణులు అంటున్నారు. మరోవైపు భారత్ -పాక్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఇరు దేశాలు ఢీ అంటే ఢీ అంటున్నాయి. అయితే ఒక వేళ యుద్ధమే జరిగితే పాక్ కు భారీగా నష్టం తప్పదంటున్నారు నిపుణులు. దీనిపై పాక్ ప్రజలు కూడా ఆందోళన చెందుతున్నారు. తమ బాధను సోషల్ మీడియా వేదికగా వెళ్లగక్కుతున్నారు. పాక్ ప్రజలు పోస్ట్ లు, మీమ్స్ తో తమ ప్రభుత్వ తీరును ఎండగడుతున్నారు. ముఖ్యంగా సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేయడం పాకిస్తాన్ వ్యవసాయం, జలవిద్యుత్ పై తీవ్రమైన ప్రతికూల ప్రభావం పడనుంది. భారత ప్రభుత్వం నిర్ణయంతో పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన సింధు పరీవాహక ప్రాంతం నుంచి నీటి సరఫరా ఆగిపోతనుంది. సింధు నదిపై ఆధారపడే పాక్ లో 80 శాతం వ్యవసాయం జరగనుంది. అలాగే జలవిద్యుత్‌లో మూడవ వంతు సింధు నది నీటి నుంచే ఉత్పత్తి అవుతుంది. ఇక సింధు జలాల ఒప్పందం అమల్లోకి వస్తే పాకిస్తాన్‌లో, ముఖ్యంగా పంజాబ్, సింధ్‌లలో తీవ్రమైన నీటి సంక్షోభానికి దారితీస్తుందంటున్నారు. ఇది నీటిపారుదలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని, భూగర్భజల క్షీణత, లవణీయత సమస్యలను మరింత తీవ్రతరం చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే పాకిస్తాన్ ప్రజలు తమ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా మీమ్స్, పోస్టు లు షేర్ చేస్తూ పాక్ సర్కారును ఎండగడుతున్నారు.

### ఉదయాన్నే ఇది తాగితే

## మధుమేహం పరార్..

**బరువు తగ్గి, తీగలా నాజుగ్గా అవుతారు..!**

**నేటి ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా కొంతమందిలో చిన్న వయస్సులోనే మధుమేహం సమస్య వస్తోంది. మధుమేహంతో బాధపడేవారు తప్పకుండా పలు రకాల జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ప్రతి రోజు రక్తంలోని చక్కెర పరిమాణాలను నియంత్రించుకోవాల్సి ఉంటుంది. అయితే, వైద్య నిపుణుల సూచన మేరకు మధుమేహం ఉన్నవారు ప్రతి రోజు యాపిల్ సైడర్ వెనిగర్ తాగడం చాలా మంచిదని అంటున్నారు. దీంతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం...**

యాపిల్ సైడర్ వెనిగర్‌లో లభించే వివిధ రకాల పోషకాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి కలిగిస్తాయి. ప్రతి రోజు రాత్రి పడుకునే ముందు యాపిల్ సైడర్ వెనిగర్ తాగితే,



రక్తంలోని చక్కెర పరిమాణాలు నియంత్రణలో ఉంటాయి. అలాగే ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచానికి కీలక పాత్ర పోషిస్తుంది. ఈ యాపిల్ సైడర్ వెనిగర్ గోరువెచ్చని నీటిని తాగితే, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్‌లో లభించే వివిధ రకాల పోషకాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి కలిగిస్తాయి. ప్రతి రోజు రాత్రి పడుకునే ముందు యాపిల్ సైడర్ వెనిగర్ తాగితే, రక్తంలోని చక్కెర పరిమాణాలు నియంత్రణలో ఉంటాయి. అలాగే ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచానికి కీలక పాత్ర పోషిస్తుంది. ఈ యాపిల్ సైడర్ వెనిగర్ గోరువెచ్చని నీటిని తాగితే, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్ మొత్తం కొలెస్ట్రాల్, %ూణూ% అంటే చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను గణనీయంగా తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయన్ని నిరూపణ కాలేదు. కొన్ని అధ్యయనాలు గ్యాస్ట్రిక్‌ని తగ్గించడం, కొవ్వుని తగ్గించడం, గ్లూకోజ్ పెరిగిన కారణంగా అనేక లాభాలను తీసుకొస్తాయని చెబుతుంది. ఈ కారకాలు పరోక్షంగా బరువు తగ్గడాన్ని ప్రభావితం చేస్తాయి. యాపిల్ సైడర్ వెనిగర్ మొత్తం కొలెస్ట్రాల్, %ూణూ% అంటే చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను గణనీయంగా తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయన్ని నిరూపణ కాలేదు. కొన్ని అధ్యయనాలు గ్యాస్ట్రిక్‌ని తగ్గించడం, కొవ్వుని తగ్గించడం, గ్లూకోజ్ పెరిగిన కారణంగా అనేక లాభాలను తీసుకొస్తాయని చెబుతుంది. ఈ కారకాలు పరోక్షంగా బరువు తగ్గడాన్ని ప్రభావితం చేస్తాయి. ఆపిల్ సైడర్ వెనిగర్ ఆపిల్ జ్యూస్ ఈస్ట్‌తో కలిపి పులియబెట్టి తయారు చేస్తారు. బరువు తగ్గడం నుంచి చర్మం, జుట్టు సంరక్షణ దాకా ఆపిల్ సైడర్ వెనిగర్ ఎన్నో రకాల ప్రయోజనాలున్నాయి. విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. పచ్చళ్లు, మెరినేడ్స్ లాంటి వాటిల్లో కూడా విరివిగా వాడతారు. ఆపిల్ సైడర్ వెనిగర్(%ూజఎ%) ఆపిల్ జ్యూస్ ఈస్ట్‌తో కలిపి పులియబెట్టి తయారు చేస్తారు. బరువు తగ్గడం నుంచి చర్మం, జుట్టు సంరక్షణ దాకా ఆపిల్ సైడర్ వెనిగర్ ఎన్నో రకాల ప్రయోజనాలున్నాయి. విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. పచ్చళ్లు, మెరినేడ్స్ లాంటి వాటిల్లో కూడా విరివిగా వాడతారు. యాపిల్ సైడర్ వెనిగర్ వల్ల కొన్ని ప్రయోజనాలున్నప్పటికీ.. దీనివల్ల కొందరిలో సైడ్ ఎఫెక్ట్స్ కూడా కలుగుతాయి. తరచూ యాపిల్ సైడర్ వెనిగర్ ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో పొటాషియం స్థాయులు తగ్గుతాయి. అలసట, మూత్రపిండాల సమస్యలు, అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయట. యాపిల్ సైడర్ వెనిగర్ వల్ల కొన్ని ప్రయోజనాలున్నప్పటికీ.. దీనివల్ల కొందరిలో సైడ్ ఎఫెక్ట్స్ కూడా కలుగుతాయి. తరచూ యాపిల్ సైడర్ వెనిగర్ ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో పొటాషియం స్థాయులు తగ్గుతాయి. అలసట, మూత్రపిండాల సమస్యలు, అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయట. యాపిల్ సైడర్ వెనిగర్ ఆమ్ల స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఇది కడుపులో యాసిడ్ స్థాయులను పెంచుతుంది. నోటిలో హానికరమైన బ్యాక్టీరియాను పెరిగేలా చేస్తాయి. ఇది క్రమంగా దంత క్షయానికి దారితీస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్ చర్మాన్ని మరింత సున్నితంగా చేస్తుంది. దీనివల్ల చర్మం సెన్సిటివ్‌గా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. యాపిల్ సైడర్ వెనిగర్ ఆమ్ల స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఇది కడుపులో యాసిడ్ స్థాయులను పెంచుతుంది. నోటిలో హానికరమైన బ్యాక్టీరియాను పెరిగేలా చేస్తాయి. ఇది క్రమంగా దంత క్షయానికి దారితీస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్ చర్మాన్ని మరింత సున్నితంగా చేస్తుంది. దీనివల్ల చర్మం సెన్సిటివ్‌గా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.

## రెండవ దశ భూముల రీ-సర్వే అవగాహన ర్యాలీ నిర్వహించిన

# తహశీల్దారు ఈశ్వరయ్య

**లింగాల ఏప్రిల్ 25 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వము చేపట్టిన భూముల రీ-సర్వేలో భాగముగా రెండవ దశలో లింగాల మండలం చిన్నకుడాల గ్రామము నందు రీ-సర్వే




అవగాహన ర్యాలీ మరియు గ్రామ సభ తహశీల్దారు ఈశ్వరయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు, ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రస్తుతం వెబ్ లాండ్ నమోదు అయి వున్న వారిలో ఎవరైనా మరణించినచో వారి కుటుంబీకుల పేర్లు నమోదు చేసుకోనుటకు మరియు ఎవరైనా భూముల కొనుగోలు చేసిన యెడల వారి పేర్లు నమోదు చేసుకొనుట సంబందించి మార్పుల కొరకు 5 మంది గ్రామ రెవెన్యూ, అధికారులను, ప్రత్యేకముగా నియమించడం, జరిగినదని, ఆయన తెలిపారు. కావున చిన్నకుడాల గ్రామ రైతులు భూ రికార్డు స్వచ్ఛీకరణ కొరకు సంబందిత గ్రామ రెవెన్యూ అధికారులకు సహకరించి రీ-సర్వే కార్యక్రమము సహకరించవలసిందిగా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రీ-సర్వే డిప్యూటీ, తహశీల్దారు, మండల సర్వేయరు, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్ మరియు చిన్నకుడాల గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

# వజ్రోత్సవాలు

**జగ్గయ్యపేట ఏప్రిల్25 సూర్య న్యూస్ :** ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 1962 సంవత్సరం ఆవిర్భావం చెంది ఇప్పటికీ 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న



సందర్భంగా గుంటూరు సమీపంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, లాంపాంలో ఈనెల 29 మరియు 30వ తేదీ లలో వజ్రోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్టు గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె అచ్యుత రాజు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా చిన్న కమతాలలో సుస్థిరమైన నికర ఆదాయం పొందగలిగే సాంకేతిక పరిజ్ఞానంపై సదస్సు జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రైతులు వ్యవసాయ అనుబంధ రంగాల శాఖల సాంకేతికతను ప్రదర్శించడానికి స్టాళ్లు ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు భారీగా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు నుండి రెండు బస్సులు అక్కడికి వెళ్ళడానికి ఏర్పాటు చేస్తున్నట్లుగా అచ్యుతరాజు తెలిపారు.

## మే 20 దేశవ్యాప్త సమ్మె...

# బుక్ లెట్స్ విడుదల... సిఐటియు

**ధర్మవరం ఏప్రిల్ 25 సూర్య న్యూస్** మే 20న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన బుక్లెట్స్ ను సిఐటియు నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా




సిఐటియు మండల కన్వీనర్ జే వి రమణ, జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ ఆదిశే షూ, చేనేత కార్మిక సంఘం నాయకులు ఎస్ . హెచ్ భాష ,టి ఆ యుబ్ ఖాన్, మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను నాలుగు కార్మిక కోడలుగా కుదించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక రకాల ప్రయత్నాలు జరుపుతున్నదని మండిపడ్డారు. కార్మిక చట్టాలను కుదించడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్ని ప్రయత్నాలకు రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయన్నారు. గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వం కార్మిక చట్టాలకు సంబంధించిన బృందానికి మన రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిలో ఆతిథ్యం కూడా ఇచ్చి, కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ మద్దతు తెలపడం జరిగినదని ,29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు కార్మిక కోడ్ లుగా అమలు చేస్తే కార్మికులకు కనీస వేతన చట్టం అమలయ్యే పరిస్థితి ఉండదని తెలిపారు.ఎనిమిది గంటల పని దినానికి స్వస్తి పలుకుతున్నారని, వేలాదిమంది కార్మికులు పోరాటాలు నిర్వహించి, ప్రాణాలర్పించి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.కావున కార్మిక హక్కులు కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ మే 20 తారీకున దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కార్మికులకు పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎల్ ఆదినారాయణ, ఎస్ హైదరాబాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన వెల్లువ

**స్వయంగా విద్యార్థుల ఇంటికి వెళ్లి అభినందించిన జిల్లా కలెక్టర్ కలెక్టర్ అరుణ్ బాబు**

**పల్నాడు ఏప్రిల్ 25 సూర్య న్యూస్ :** జిల్లాలోని కారంపూడి మండల కేంద్రంలో ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన ఒప్పిచర్ల జడ్పీ హైస్కూల్ విద్యార్థిని పావనిచంద్రిక 600 మార్కులకు గాను 598 మార్కులు





సాధించింది. అలాగే కారంపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన కోనేటి. కావ్యశ్రీ 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించింది. వీరిని శుక్రవారం పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు కారంపూడి మండలంలో పర్యటించి, స్వయంగా విద్యార్థినిల ఇంటికి వెళ్లి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిల ఉన్నత చదువుకు అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని, ఆయా కుటుంబాలకు కలెక్టర్ భరోసా కల్పించారు. రానున్న రోజుల్లో ఇంక ఉన్నత చదువులలో మంచి ఫలితాలు సాధించి తమ లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ అరుణ్ బాబు అన్నారు. ముందుగా కారంపూడి చేరుకున్న కలెక్టర్ అరుణ్ బాబు వినుకొండ రోడ్డులోని మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన నీటి తొట్టిలను అయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా విద్యశాఖ అధికారి చంద్రకళ, గురజాల ఆర్డిఓ మురళీ, మండల విద్యశాఖ అధికారి రవికుమార్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, ఎంపీడిఓ గంట. శ్రీనివాసరెడ్డి, ప్రధానఉపాధ్యాయులు అనంతశివ, పంచాయతీ విస్తరణ అధికారి కాసిన్య నాయక్, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా వేల క్యూబిక్ మీటర్ల

# మట్టి అక్రమ రవాణా...!

### సోలం వారి కుంటలో 20వేల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకాలు

### ప్రజా పాలన..ప్రజా ప్రభుత్వంలో అక్రమాలకు అడ్డు కట్ట పడేనా..!!...అధికారులకు మట్టి దొంగలు కనపడలేదా..!

### తెలిసినా చర్యలకు ఉపక్రమించే సాహసం చేయలేదా...జర్నలిజనికి మచ్చ తెస్తున్న మట్టి ఘణులపై విమర్శలు..?

**మహబూబాబాద్ ఏప్రిల్ 25 సూర్య న్యూస్:** మండలంలోని బయ్యారం రెవెన్యూ గ్రామ పరిధిలో సోలం వారి కుంటలో గత కొన్ని నెలలుగా మట్టి తవ్వకాలు కొంత మంది విలేకరుల ముసుగు వేసుకొని కొనసాగిస్తూ ఉన్నారు.సమాజంలో జరిగే అవినీతి అక్రమాలపై ఎప్పటికప్పుడు వార్తల రూపంలో అధికారులకు,ప్రజలకు చేరువ చేయడంలో వీరి పాత్ర ఎంతో ముఖ్యం కానీ మండలంలో అందుకు భిన్నంగా కొంతమంది జర్నలిజమనే పదానికి కీడు తెస్తూ ప్రశ్నించే వారిపై అపకీర్తి అంటగడుతూ నీతి సుద్దులు వల్లవేస్తు జనం ముందు పోజులు కొడుతూ వీరి చీకటి దందాలు చేస్తూ అధికారులు మందలిస్తే.. జర్నలిస్టుల ముసుకు ధరించి ఈ అక్రమ మట్టి, ఇసుక దందాలు అనేక సంవత్సరాలుగా నడిపిస్తు లక్షల రూపాయల సొమ్ము చేసుకుంటూ మండలంలో మేమే మెయిన్ విలేకరుల మంటు మండలంలో పలువురు అధికారుల వద్ద షో లు చేస్తూ ఉన్నారని స్థానిక జనం చర్చించు కుంటున్నారు. వీరు చేసే అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని విలేఖరులను ప్రజల వద్ద,అధికారుల వద్ద నవ్వుల పాలు చేయడం వారి వంతుగా మారింది.జర్నలిస్టు వృత్తి కే మాయని మచ్చల తయారు అయ్యారు.దీనితో మండలంలో మట్టి,ఇసుక అక్రమ వ్యాపారం చేసే వారిని విలేకరులంటారా...జనం వీరిని చిదరించుకుంటున్నారు.సోలం వారి కుంటలో సుమారుగా 9 వేల చదరపు గజాలలో,పది మీటర్ల ఎత్తుతో జేసిబీ మిషన్ తో



సుమారుగా 15 నుండి 20 వేల క్యూబిక్ మీటర్ల మట్టిని మైనింగ్, రెవిన్యూ శాఖ, ఐ.బి అధికారుల అనుమతులు లేకుండా మట్టి అక్రమ వ్యాపారం ఈ మట్టి దొంగలు కొనసాగిస్తున్నారు.ఇంత జరుగుతున్నా, అధికారులకు కనపడలేదా..లేదా వారికి అంతా తెలిసే నడిచిందా అని స్థానికులు ఆరోపిస్తున్నారు. వేల క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు ఒకటి,రెండు రోజులలో ట్రాక్టర్ లలో లారీల్లో తరలింపు జరిగిందా అంటే,,కాదు కాదు నెలల తరబడి మట్టి అక్రమ రవాణా జరుగుతున్నా...అధికారులు ఎందుకు పట్టించుకోవటం లేదు... అధికారుల తీరు పై ప్రజలలో మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉంది. ప్రజా పాలన..ప్రజా



ప్రభుత్వం లో ఇప్పటికైనా సోలేం వారి కుంట అలాగే మండలంలో చిన్న చెరువులు,కుంట లలో మట్టి ఎంత అక్రమ రవాణా కు గురైందో,సర్వే చేసి వాహనాలను సీజ్ చేసి, ఎంత మట్టి తస్కరణ కు గురైందో అంతకు డబుల్ ఫైన్ వేసి ప్రభుత్వ ఆదాయానికి నిధులు సమాకూర్చుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా మండల,జిల్లా అధికారులు స్పందించి మట్టి దొంగల పనికి కళ్లెం వేసి, ప్రకృతినీ, సహజ వనరులను కాపాడాలని పలువురు వేడుకుంటున్నారు.

# విద్యుత్ సరఫరాకు స్వల్ప అంతరాయం

**సీతారామపురం ఏప్రిల్ 25 సూర్య న్యూస్** సీతారామపురం మండలంలోని విద్యుత్ వినియోగదారులకు నేడు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్వల్ప విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఉదయగిరి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామపురంలోని 33 కెవి ఫీడరు సప్లై మరమ్మత్తుల కోసం ఉదయగిరి సబ్ స్టేషన్ నందు 132 కెవి సప్లై ఆపుతున్నారని కావున సీతారామపురం మండల పరిధిలో విద్యుత్ సరఫరాకు స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలియజేశారు.

## తాగునీటి పైప్ లైన్‌లపై పెంటదిబ్బలు వేస్తే

# కఠిన చర్యలు

**ఇన్చార్జి ఈవో పి ఆర్ డి బాలన్న వెల్లడి**

**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 25 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా మండల కేంద్రమైన చిప్పగిరి తో పాటు మండలంలో ఏ గ్రామంలో గాని మంచినీటి పైప్లైన్లపై పెంట దెబ్బలు



వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు కేసులు నమోదు చేయిస్తామని ఇన్చార్జి ఈవోపీఆర్డి బాలన్న హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రమైన చిప్పగిరిలో కొత్త చర్చి దగ్గరలో కొండాగేరి ఎస్సీ బీసీ కాలనీ వెళ్లే రహదారిపై సిసి రోడ్డు పక్కన ఉన్న పైప్ లైన్ పై పెంటదిబ్బలు వేయడంతో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే స్పందించి జెసిబి తో పైప్ లైన్ పై ఉన్న పెంటను తొలగించారు. తిరిగి పైప్లైన్ పై పెంట దిబ్బలు వేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ గ్రామస్తులు సహకరించాలని కోరారు. పైప్లైన్ పై పెంటదిబ్బలు వేయడం వల్ల పైపులు దెబ్బతిని లీకేజీ ఏర్పడి త్రాగునీటిలో కలిసితనీరు ప్రవహించి ప్రజలు వివిధ రకాల రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు .దీంతో ప్రతి ఒక్కరూ పబ్లిక్ ప్రభుత్వ స్థలాల్లోనా, త్రాగునీటి పైపులైన్ల పైన పెంట దిబ్బలు వేయడం మానుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే పంచాయతీరాజ్ యాక్ట్ చట్ట ప్రకారం ఎవరైనా సరే చర్యలు తప్ప ఉన్నారు

## ఉగ్రవాద దాడులమృతులకు...

# ప్రజాసంఘాల ఘన నివాళులు

**దేవరపల్లి ఏప్రిల్ 25సూర్య న్యూస్** పెహల్గాం ఉగ్రవాద దాడులకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి ఎస్ భగత్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారికి గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద నివాళులర్పించారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ భద్రత వైఫల్యమే దాడులకు కారణమని అన్నారు నిఘా సంస్థలు హెచ్చరిస్తున్నప్పటికీ పర్యాటక ప్రాంతంలో ఎటువంటి భద్రత కల్పించకపోవడం దారుణం అన్నారు మృతి చెందిన వారికి ఈ సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు ఉగ్రవాదానికి మతంతో సంబంధం లేదన్నారు వైశ్యామ్యాలు రెచ్చగొట్టడం కోసం మతోన్మాదులు చేస్తున్న దుష్ప్రచారని తిప్పి కొట్టాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఉండవల్లి కృష్ణారావు, పిన్నమనేని సత్యనారాయణ ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే రత్నాజీ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు రాపాక స్వర్ణ, ఆకుల ప్రసన్న, బాలోత్సవ కమిటీ నాయకులు ఆచంట సుభాష్ చంద్రబోస్ ,మిరియాల క్రాంతి స్కూల్ స్వీపర్స్ ప్రత్తిపాటి ధనలక్ష్మి, కే పోచమ్మ, అడపా సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియాపై అవగాహన ర్యాలీ

**జగ్గయ్యపేట ఏప్రిల్25 సూర్య న్యూస్ :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా దోమల పుట్ట కుండా, కుట్టకుండా ని ర్మూలిద్దాం మలేరియా వ్యాధి సోకకుండా కట్టడి చేద్దాం అంటూ వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు




జగ్గయ్యపేట పురపాలక సంఘం వారు జగ్గయ్యపేట పట్టణం కాకాని నగర్ లోనీ గాంధీ బొమ్మ సెంటర్లో శుక్రవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇంటింటికి తిరుగుతూ మలేరియా పై అవగాహన పాంప్లేటును అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల కోసమే ప్రజా దర్బార్

## శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం

**పామిడి ఏప్రిల్ 25 సూర్య న్యూస్** పట్టణం లో పంచాయతీ కార్యాలయం నందు శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్ నియోజకవర్గ శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం పామిడి మండల ఇన్చార్జి ఈశ్వర్ పాల్గొన్నారు ముందుగా గత రెండు రోజుల కిందట జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాది దాడిలో 28 మంది మృతి చెందిన సంగతి అందరికీ తెలిసినదే వారికోసం శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం నటించారు అనంతరం వివిధ సమస్యలను కోసం ప్రజా దర్బారు కార్యక్రమానికి వచ్చినటువంటి ప్రజలు అర్జీల రూపంలో అందించారు అనంతరం ఎమ్మెల్యే గుమ్మలూరు జయరాం మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో ప్రజ సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రజా దర్బారు కార్యక్రమం చేపట్టారు ఎమ్మెల్యే గుమ్మలూరు జయరాం మాట్లాడుతూ పట్టణంలో కూడా ఎక్కడైనా సమస్యలు విద్యుత్ సమస్యలు పెన్షన్ సమస్యలు సమస్యలు ఉన్న అతి త్వరలో అధికారులతో పరిష్కరించేలా చేస్తామన్నారు ఎందుకంటే అతి తక్కువ సమయంలోనే నన్ను నమ్మి ఓట్లు వేసి గెలిపించారు కనుక మీ



సమస్యలు ఎలాంటివైనా మీకోసం ఖచ్చితంగా పరిష్కరిస్తాను. మీరు సమయం పాటించండి ఎవరు కూడా ఏ కార్యాలయానికి వెళ్లిన గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉండి మీ సమస్యలు ఏవైనా ఉంటే కచ్చితంగా చేయించుకోండి మీకు పని జరగకపోతే మీ మండల ఇన్చార్జి ఈశ్వర్ అందరికీ అందు బాటులో ఉండేందుకు ఇన్చార్జి నియమించామన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పామిడి మండల ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరిమల ప్రభాకర్ చౌదరి, రూరల్ కన్వీనర్ ముసలి రెడ్డి, బి.మోహన్, రమేష్ నాయక్, చంద్ర ఆచారి, తూర్పుంటి ఓబులేష్, మరియు కూటమి నాయకులు పలు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ప్రజలకు...
# మెరుగైన జీవన ఉపాధి

**జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు**



**కారంపూడి ఏప్రిల్ 25 సూర్య న్యూస్ :** మెరుగైన జీవనోపాధి కోసం ఉపాధి హామీ పనులను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అన్నారు. కారంపూడి మండల కేంద్రంలో జరిగే ఉపాధి హామీ పనులను, పశువులకు ద్రాహాన్ని తీర్చేందుకు నిర్మించిన తొట్లను శుక్రవారం నాడు పరిశీలించారు. ఉపాధి పని కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూలీలకు సదుపాయాలు మండల అధికారులు కల్పించాలని సూచించారు. ఎండలు దృశ్య పనిచేసే కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## రైస్ మిల్లులను తనిఖీ చేసిన...
# నందిగామ ఆర్డీఓ


**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్25 సూర్య న్యూస్** నందిగామ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉన్న జగ్గయ్యపేట మండలం గరికపాడు,జగ్గయ్యపేటలో ఉన్న శ్రీ పద్మావతి శ్రీనివాస బాయిల్డ్ రైస్ మిల్ మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి బాయిల్డ్ రైస్ మిల్స్ ను నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి బాలకృష్ణ శుక్రవారం తనిఖీ చేశారు.వరి కొనుగోలు కేంద్రాల నుంచి ట్రక్ షీట్ జనరేట్ చేసి మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని సకాలంలో దిగుమతి చేసుకొని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని కస్టోడియన్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమలో జగ్గయ్యపేట తహసీల్దార్ మనోహర్ ,సివిల్ సప్లయ్స్ డిప్యూటీ తహసీల్దార్ మరియు కస్టడోయన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



## హంద్రీ నీవా ద్వారా మండలానికి
# సాగు నీరు అందించాలి

**ఏపీ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సంత కాల సేకరణ**

**దేవనకొండ ఏప్రిల్ 25సూర్య న్యూస్ :** మండలానికి సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం దేవన మండల కార్య దర్శి కోటకొండ సి.సూరి



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గుడిమరాళ్ళ గ్రామం లో రైతు లతో సంత కాల సేకరణ ప్రారంభించారు.ఈ సంధ్బంగా కోట కొండ సూరి మాట్లా డుతూ ఈ ప్రాంతం కరువు కు నిలయమైనది.పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతానికి నిత్యం అన్యాయం జరుగుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలి అని ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర, అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఆందోళనచేయడం జరిగిందిందని అయన తెలిపారు హంద్రీ నీవా కు గుండ్ల కొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ వరకు పొలాలకు సాగునీరు అందించాలి , అదేవిధంగా భానుకుంట చెరువు , గుడిమిరాళ్ల, నిమ్మల బండ, తుమ్మలచెరువు, బంటుపల్లి, అనుకుంట చెరువు, చెల్లెలు చెలిమిల, బండపల్లి చెరువు, కోటకొండ చిన్నోని చెరువు మాచాపురం చెరువు, హంద్రీనీవా ద్వారా నింపాలి దీనికి అవసరం అయిన నిధులు ఇచ్చి పూర్తి చేయాలని ప్రభు త్వానికి విజ్ఞాప్తి చేశారు. సాగు నీరు ఈ ప్రాంతానికి రావాలంటే రాజకీయాలకు అతీతంగా రైతు లందరిని ఐక్యంచేసీ పోరాడాల్సిన అవసరం ఉన్నది అని తెలిపారు సంత కాల సేకరణ. ఉద్యమం ప్రారంభం మాత్రమే అని ఆయన తెలిపారు రాబోయే కాలంలో సాగునీరు సాధించుకోవడం కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పోరాట కార్యక్రమానికి ప్రజలందరూ రైతులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఇప్పుడు కూటమి ప్రభుత్వం రైతులను దగా చేస్తున్నదని ఆయన అన్నారు.ఈ కార్య క్రమం లో కృష్ణ, కౌలుట్ల రామాంజనేయులు, ప్రభాకరు, అనిల్ కుమార్,మరియు రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మత మార్పిడికి సంబంధించిన సభలు కాదు

**పులివెందుల ఏప్రిల్ 25సూర్య న్యూస్:** పులివెందులలో మే 5, 6 ,7,వ తేదీలలో నిర్వహించే రక్షణ సువార్త సభలను విజయవంతం చేయాలని ప్లెక్సీలు రింగ్రోడ్డు చుట్టూ



ఏర్పాటు చేశామే కానీ అవి మత మార్పిడి సంబంధించిన ఫ్లెక్సీలు కాదని పులివెందుల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రశాంత్, సభ్యులు ఉదయ్ కుమార్, దేవరాజ్, డేవిడ్ రాజ్, అశోకులు అన్నారు. శుక్రవారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, మతమార్పిడికి సంబంధించినవి కావని శాంతి మార్గము ఏసుక్రీస్తు లోకమునకు శాంతిని ప్రబోధించే సూక్తులు మాత్రమే ఏర్పాటు చేశామన్నారు. ఫ్లెక్సీలలో ఎక్కడా కూడా మతమార్పిడి సంబంధించిన అంశాలు లేవన్నారు. క్రైస్తవం అనేది కులం మార్పిడిలకు సంబంధించిన కాదని శాంతి మార్గములలో ప్రబోధించు వారిని క్రైస్తవులు అంటారని వారు అన్నారు. కొంతమంది పార్టీల నాయకులు మతమార్పిడులకు సంబంధించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. అవి మతమార్పిడి సంబంధించిన కాదని కేవలం రక్షణ సువార్త సభలకు సంబంధించిన ఫ్లెక్సీలు మాత్రమే ఏర్పాటు చేశామన్నారు. 5 6 7 తేదీలలో నిర్వహించే సభకు అధికారుల అనుమతి తీసుకుని లక్షలు ఏర్పాటు చేస్తామని వారన్నారు. లక్షలు ఏర్పాటుకు సంబంధించిన రుసుము కూడా మున్సిపల్ కార్యాలయంలో చెల్లిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అశోకు, పులివెందుల చర్చి పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నూనె గింజల పంటల ఉత్పత్తి గణనీయంగా పెంచాలి

**: జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య**

**కర్నూలు ఏప్రిల్ 25 సూర్య న్యూస్:** జిల్లాలో నూనె గింజల ఉత్పత్తిని గణనీయంగా పెంచాలని నేషనల్ మిషన్ ఆఫ్ ఎడిబిల్ ఆయిల్స్- (ఆయిల్ సీడ్స్ ) కన్వర్జేన్స్ సమావేశము లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ తన చాంబర్ లో నేషనల్ మిషన్ ఆఫ్ ఎడిబుల్ ఆయిల్స్ కన్వర్జేషన్ సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ మరియు రైతుల సంక్షేమ విభాగం ద్వారా " క్రిశోన్నతి " పథకం క్రింద నేషనల్ మిషన్ ఆఫ్ ఎడిబుల్ ఆయిల్స్- ఆయిల్ సీడ్ ను కొత్తగా ఏర్పాటు చేసి , దీని ద్వారా జిల్లాలో 5 సంవత్సరాల కాలం లో నూనె గింజల ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికి తీసుకోవలసిన చర్యలు , మార్గదర్శకాలను సూచిస్తున్నదని తెలిపారు. నూనె గింజల ఉత్పత్తి కొరకు 500 హెక్టార్ల భూమి ఖరీఫ్ కొరకు మరియు 500 హెక్టార్లు రబి సీజన్ లకు కేటాయించాలని కోరారు. వీలైనంతవరకు సాగులో లేని భూములను గుర్తించి ఆ భూములను సాగులోనికి తీసుకుని వచ్చి అందులో నూనె గింజల సాగు జరిపే చర్యలు తీసుకోవాలని తెలిపారు.200 మంది రైతుల భూముల ను ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసుకొని వారిని ప్రోత్సహించి వారికి ఈ నూనె గింజల సాగువలన ఎక్కువ ఆదాయం వస్తుందని తెలియజేస్తూ వారిని చైతన్యపరిచి నూనె గింజల సాగు పెంచే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ భూముల ద్వారా ఆముదం, వేరుశనగ ,ప్రొద్దుతిరుగుడు మొదలు నూనె గింజలు పండించడానికి అవసరమైన విజ్ఞానాన్ని, శిక్షణ మరియు విత్తనాలు ఎరువులు వాటిని ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ (ఎఫ్.పి.ఓ) ల ద్వారా ఇప్పించే చర్యలు, అవసరమైన లోన్లు బ్యాంకుల ద్వారా ఇప్పించే చర్యలు చేపట్టాలని కోరారు. రైతులకు అన్ని విషయాలలో ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.





రైతులు తమ పంటలను మార్కెటింగ్ చేసుకోవడానికి కూడా అన్ని అవకాశాలు కల్పిస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎఫ్ పి ఓ ల ను వారి వివరాలు తెలియజేయవలసిందిగా కోరారు. గోనెగండ్ల ఎఫ్ పి ఓ నల్లారెడ్డి మాట్లాడుతూ మా దగ్గర 600 మంది రైతుల సమూహంతో సమిష్టి వ్యవసాయ పనులు చేస్తున్నామని ,ఎనిమిది కోట్ల టర్నోవర్ తో ముందుకెళుతు న్నట్టు, రాష్ట్రంలో ప్రముఖ ఎఫ్ పి ఓ గా ఉన్నామని తెలియజేశారు. ఎఫ్ పి ఓ పత్తికొండ సుగాలి నాగన్న నాయక్, ఎమ్మిగనూరు తిరుమలేశ్వర్ రెడ్డి ఎఫ్ పి ఓ లు వారు చేస్తున్న వ్యవసాయ పనులు , పండిస్తున్న పంటల వివరాలు, వ్యాపారం టర్నోవర్ ల గురించి మరియు వారికి అవసరమైన సహాయ సహకారాలు వారికి ఉన్న ఆలోచనలు జిల్లా జాయింట్ కలెక్టర్ కు తెలియజేశారు. అంతకుముందు జిల్లా వ్యవసాయ అధికారిని వరలక్ష్మి మాట్లాడుతూ..." డిస్టిక్ ఆయిల్ సీడ్ మిషన్ కమిటీ ," కి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉంటారని, సహకార శాఖ ,వ్యవసాయ శాఖ, హార్టికల్చర్, ఆత్మ, బ్యాంక్ మరియు ఎఫ్.పి. ఓ లు మెంబర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు. అలాగే " డిస్టిక్ ఎగ్జిక్యూటివ్ కమిటీ " కి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా వ్యవహరిస్తూ వ్యవసాయ, ఆత్మ, ఆర్థిక శాఖ అధికారులు మెంబర్లుగా వ్యవహరిస్తారని తెలియజేశారు. ఈ రెండు కమిటీలు రైతులకు అవసరమైన అన్ని సేవలు అందజేస్తారని తెలియజేశారు.ఈ సమావేశానికి జిల్లా అగ్రికల్చర్ అధికారి లలితా వరలక్ష్మి, కోఆపరేటివ్ అధికారి రామాంజనేయులు ,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామచంద్ర రావు , ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, డిఎం సీడ్స్ ధనలక్ష్మి, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ రత్న ప్రసాద్ , ఎస్ ఈ ఇరిగేషన్ ద్వారక నాథ్ రెడ్డి, బనవాసి కెవికె ప్రిన్సిపాల్ రాఘవేంద్ర చౌదరి, ఎఫ్ పి ఓ లు ఎమ్మిగనూరు, గోనెగండ్ల, పత్తికొండ సంబంధితులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడిలో మరణించిన వారికి నివాళులు

**గుంతకల్లు ఏప్రిల్ 25 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్.కే.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థుల ఆధ్వర్యంలో పహల్గాం లో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించడం




జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య మాట్లాడుతూ పహల్గాం లో జరిగిన విషాదకర ఘటనపై మనమంతా తీవ్ర దిగ్భ్రంధానికి లోనయ్యాము.ఈ సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామని,వారి కుటుంబ సభ్యులకు ఈ విపత్కర సమయంలో ధైర్యం, సహనం కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.ఈ దుర్ఘటన వల్ల బాధితుల కుటుంబాలకు జరిగిన నష్టం తీర్చలేనిది. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఆదరణ, మనోబలం కలగాలని కోరుకుంటు ప్రిన్సిపాల్ అధ్యాపకులు ఎన్సిసి క్యాండిడేట్స్ విద్యార్థులు మరియు అధ్యాపకేతర సిబ్బంది అందరూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.



## ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**నందికొట్కూరు ఏప్రిల్ 25సూర్య న్యూస్ :** భగవత్కథా శ్రవణమునందు ఎవరి నేత్రాలు చెమ్మగిల్లుతాయో వారే ఉత్తమ భక్తులని, నిర్మలమైన భక్తి మనసును శుద్ధిపరచి, పవిత్రంగా మార్చుతుందని, అటువంటి నిర్మలమైన భక్తిని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలి అని, అప్పుడే దేశంతో పాటు ప్రపంచం స్వర్గధామం అవుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో వారు ప్రవచించారు. గత మూడు రోజులు వీరం నాగేశ్వరరెడ్డి, తరిగొండ వెంగమాంబ సేవాసమితి అధ్యక్షులు పసుపులేటి నీలిమ, అసిస్టెంట్ ప్రొఫెసర్ యం.పార్వతి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, అర్చకులు గురు బసయ్య, మంజునాథ, ఆలయ కమిటీ అధ్యక్షులు సాపూరు శంకరప్ప, మహిళా మండలి అధ్యక్షులు, పార్వతమ్మ , మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్లూరు లక్ష్మి, స్కాలర్స్ పాఠశాల అధ్యక్షులు కాళ్ళూరి శివప్రసాద్, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, సోమిశెట్టి లత, శెట్టి గిరిజ, శెట్టి రేణుక, రాధా, మల్లేశ్వరమ్మ, అనూష, సౌజన్య, జగదీశ్వరి, సతీదేవి, రజిని, సుగుణ, సాపూరి సుధాకర్, గంగప్ప, కాళ్ళూరి శివప్రసాద్, శెట్టి పెద్ద వీరన్న, సాంబశివప్ప, శెట్టి విజయశంకర్, శెట్టి సుధాకర్, శెట్టి రవీంద్ర ప్రసాద్, సపూరి రవికుమార్, భాగవత సమాజం సభ్యులు జయరాం రెడ్డి, పెద్ద నాగలక్ష్మయ్య, ఎల్. రామ లక్ష్మయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.






# పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం

**మహిళలు చిన్నారుల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి...బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై దాడులు..జిల్లా ఎస్పీ కంచె శ్రీనివాసరావు ఐపిఎస్**

**పల్నాడు ఏప్రిల్ 25 సూర్య న్యూస్ :** జిల్లాలోని పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నాడు పలనాడు జిల్లా ఎస్పీ కంచె శ్రీనివాసరావు ఐపిఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులను హేతుబద్ధంగా విశ్లేషించి తగ్గించాలని, అదేవిధంగా పోలీస్ స్టేషన్ లను ఆశ్రయించే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, సున్నితమైన భాషతో మాట్లాడాలని, వారితో మమేకమై సమస్యలను ఓపికగా విని, ఫలితంగా బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించాలని పోలీస్ అధికారులకు సూచించారు. అంతేకాకుండా మహిళలు, బాలికలు, చిన్నారుల ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి, తగు చర్యలు తీసుకోవాలని, వారికి సంబంధించిన కేసుల విచారణ సమయంలో తప్పనిసరిగా మహిళా పోలీస్ అధికారి గాని, సిబ్బంది గాని ఉండేటట్లుగా చూసుకోవాలని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్దిష్ట సమయంలోగా చర్యలు చేపట్టి, పోర్టల్ లో డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాలన్నారు. పోక్సో కేసులు, మహిళల పై జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ప్రాపర్టీ కేసులు, మిస్సింగ్ కేసులు మొదలైన కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని మరియు సదరు నేరాలు అరికట్టే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ సూచనలను తెలిపే సైన్ బోర్డులను అవసరమైన చోట "స్టాప్ బోర్డుల"ను ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేయాలని సూచించారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై ప్రతిరోజు దాడులు నిర్వహించి, వారిని పూర్తిస్థాయిలో కట్టడి చేస్తే




నేరాలు కూడా తగ్గే అవకాశం ఉందన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిటిషన్లు, పోక్సో కేసులు, గ్రేవ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, చీటింగ్ కేసులు, 174 సిఆర్, పిసి కేసులు, మిస్సింగ్ కేసులు, , గంజాయి, నాటుసారా ల కట్టడికి తీసుకోవలసిన చర్యల గురించి సమీక్షించారు. పోలీస్ అధికారులతో మాట్లాడుతూ 112 ఎమర్జెన్సీ నెంబర్ల నుండి వచ్చు కాల్స్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వాటి పట్ల నిర్లక్ష్యం వహించకుండా వెనువెంటనే స్పందించి, సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలన్నారు. కాల్ వచ్చిన సమయం మరియు సంఘటన స్థలానికి చేరుకున్న సమయాన్ని పరిగణలోకి తీసుకొని నిర్లక్ష్యంగా స్పందించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. రౌడీలు, సస్పెక్ట్ లు,పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. వారి ప్రవర్తన ఎలా ఉంది, వారు కొత్త వ్యక్తులను ఎవరినైనా కలుస్తున్నారా, ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉంటుందా వంటి సమాచారాన్ని సేకరించుకోవాలన్నారు. గంజాయి అక్రమ రవాణా, క్రయ విక్రయాల పై కఠినంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా గాంజా ను అమ్మేవారు ఉంటే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నాటుసారా తయారీ, క్రయ విక్రయాలపై నిఘా వుంచి, వాటిని ఎప్పటికప్పుడు అరికట్టాలని, ఆ ప్రదేశాలలో కార్డన్ అండ్ సెర్చ్ లు, దాడులు నిర్వహించాలన్నారు. గతంలో నాటుసారా సంబంధిత కేసులలో బైండోవర్ చేసిన వ్యక్తులు మరల పట్టుపడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విచారణ దశలో వున్న కేసులను సాంకేతిక పరిజ్ఞాన్ని, వృత్తి నైపుణ్యాన్ని ఉపయోగించి వేగవంతంగా దర్యాప్తు చేసి సంబంధిత కోర్టులో ఛార్జ్ షీట్ వేయాలన్నారు. కోర్టులో ట్రైల్ సక్రమంగా జరిగే విధంగా సంబంధిత డిఎస్పీ, సిఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు స్వయంగా పర్యవేక్షించుకోవాలన్నారు. సాక్షులు సరైన రీతిలో నిర్భయంగా న్యాయమూర్తి ఎదుట సాక్ష్యం చెప్పేవిధంగా తర్ఫీదు ఇవ్వాలని, నిందితుడికి కోర్టు శిక్ష విధించినప్పుడే మనం బాధితులకు సరైన న్యాయం చేసినట్లు అవుతుందన్నారు. ఈ నెలలో ఎడ్లపాడు మరియు చిలుకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ లోని కేసులలో కోర్టు శిక్షలు విధించడం జరిగింది. శిక్షలు పడటానికి కృషి చేసిన చిలకలూరిపేట రూరల్ సీఐ, ఎడ్లపాడు ఎస్ఐ మరియు చిలకలూరిపేట రూరల్ ఎస్సై ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కె. శ్రీనివాసరావు ఐపీఎస్ తో పాటు అదనపు ఎస్పి అడ్మిన్ జె.వి.సంతోష్, నరసరావుపేట డిఎస్పి కే. నాగేశ్వరరావు ఐఐహెచ్, సత్తెనపల్లి డిఎస్పి ఎం. హనుమంతరావు, ఆర్ఐ లు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## సహకార సంఘాలలో రైతులకు అవగాహన సదస్సు

**చౌడేపల్లి ఏప్రిల్ 25 సూర్య న్యూస్ :** మండలం లోని ఫ్యాక్స్ కార్యాలయము నందు శుక్రవారం రైతుల తో సమావేశము ఏర్పాటు చేయడమైనది. ఈసమావేశమునకు ముఖ్య



అతిథులుగా పి.ఐ.సి.యస్ అరీఫుల్లా, డి.సి.సి.బి మేనేజర్ నాగవేణి, సూపర్ వైజర్ అదిమోహన్ రెడ్డి, వ్యవసాయాధికారిణి జ్యోతి,సీనియర్ ఇన్పెక్టర్ రెడ్డెప్ప, సొసైటీ సి.ఈ.ఓమునిరజ, మరియు సొసైటీ సిబంది పాల్గొన్నారు. ఈ సమావేశమునకు సొసైటీ సభ్యులు,రైతులు, మహిళలు పాల్గొన్నారు. మండలంలో భూములు కలిగి ఉన్న రైతులకు వివిధ రకాల రుణాలు,సి.యస్.సి ద్వారా అందిస్తున్న సేవల విషయాలు మరియు వ్యవసాయ శాఖ వారి నుండి అందిస్తున్న ఇన్పుట్ సబ్సిడీలను, విత్తనాలు, ఎరువులు, ప్రతి ఒక్కరూ సకాలంలో తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసి వారి అభ్యర్ధనలను విని తర్వాత సభను జయప్రదం చేయడమైనది.

## విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు రెంటాల

### చిన్న పుల్లయ్య నేత్రదానం

**పులివెందుల ఏప్రిల్ 25సూర్య న్యూస్:** పట్టణం జొన్న వెంకటయ్య వీధి కి చెందిన విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు రెంటాల చిన్న పుల్లయ్య (76 సంవత్సరాలు)



మరణించడం తో ఆయన భార్య వరదమ్మ, కుమారుడు పుల్లయ్య, కుమార్తె హరిత, కోడలు విజయ కుమారి, అల్లుడు శివ కుమార్ లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని నివాసం వద్దకు వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధత్వం తో బాధ పడుతున్న అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన 7093204537 లేదా 9966509364 లకు సమాచారం ఇచ్చి అంధ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు నేత్ర దానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం లోని చలపతి, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్బంగా ర్యాలీ

**చౌడేపల్లి ఏప్రిల్ 25 సూర్య న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చౌడేపల్లి పరధి లో ర్యాలీ నిర్వహించారు.అనంతరం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగావైద్యాధికారి




డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ఆడ అనాఫిలాస్ దోమ వలన మలేరియా జ్వరం కలుగుతుందని తెలిపారు.చలి జ్వరం ఉన్న వాళ్ళు తప్పక మలేరియా పరీక్ష చేసుకోవాలని అన్నారు. నిల్వ ఉన్న నీటిలో దోమలు వాలి గుడ్లు పెడతాయి.మూడు రోజుల్లో తోక పురుగులు(లార్వా) వస్తాయి.ఏడు రోజుల్లో దోమలు అవుతాయి.కాబట్టి వారానికి ఒక రోజు నీరు నిల్వ ఉన్న తొట్టెలు, బిందెలు, పాత్రాలన్నీ కాలీ చేయాలి. ఫ్రైడే డ్రై డే పాటించాలి. ఇంటిలోకి దోమలు రాకుండా కిటికీలకు మెష్ వేయించాలి. సాయంత్రం వేపాకు పొగ వేసుకోవాలి.దోమతెరలు, అల్ అవుట్ జెట్ లిక్విడ్,ఓడోమోస్ క్రీం లు వాడాలి.పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.నాలుగు రకాల మలేరియా జ్వరాల్లో సెరిబ్రల్ మలేరియా ప్రాణంతకమని తెలిపారు.అన్ని ప్రభత్వ ఆసుపత్రులలో మలేరియా పరీక్షలు మరియు మందులు ఉచితం కార్యక్రమంలో యం.పి.హెచ్.ఓ హరి, పి.హెచ్.యన్. జయలక్ష్మి, సూపర్ వైజర్లు బహువుద్దీన్, జమున, వైద్య సిబ్బంది పాల్గొన్నవారు.

## మలేరియా అంతం మనతోనే...

**ఏలూరు ఏప్రిల్ 25 సూర్య న్యూస్** జిల్లా లోని పెదపాడు మండలంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది దోమల ద్వారా వ్యాపించే




వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవడం తోపాటు ప్రతి ఒక్కరు దోమల సంతాన ఉత్పత్తి చేసే ప్రదేశాలను సమానంగా నిర్మూలిద్దామని అందుకు ప్రతి శుక్రవారం తప్పనిసరిగా ఫ్రైడే డ్రై డే పాటిస్తామని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడాని కి ఛాయాసత్తుల కృషి చేద్దామని ప్రజలందరికీ ప్రజలందరికీ దోమల ద్వారా వచ్చే వ్యాధులు పట్ల అవగాహన కల్పిందామని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో మా వంతు పాత్ర పోషిద్దామని వైద్య ఆరోగ్యశాఖ పురోగమనానికి పాటుపడడమే కాక ప్రజా అభినన్నతికి ఎనలేని వైద్యం ఆరోగ్య సేవలు అందించగలవారమని. వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేసినారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చక్రధర్. డాక్టర్ అనంత పాల్. సిహెచ్ఓ రామలక్ష్మి, హెచ్ వి విజయలక్ష్మి, పిహెచ్ ఎన్ జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ పి శ్రీనివాస్, బి రమేష్, పి.సురేష్,జి వెంకట రాము, ఏఎన్ఎం రత్నకుమారి మరియు ఆశ వర్కర్స్ పాల్గొనడం జరిగినది.

## పహల్గాంలో ముష్కరులు చేసిన దాడిని ఖండిస్తూ ముస్లింలు మౌన ప్రదర్శన

**ఎమ్మిగనూరు టౌన్ ఏప్రిల్ 25 సూర్య న్యూస్** కాశ్మీర్ లోయ ప్రాంతమైన మరో స్విట్జర్లాండ్ ను తలపించే పర్యాటక ప్రాంతానికి విచ్చేసిన యాత్రికులపై పాకిస్తాన్



ముష్కరులు చేసిన దాడిని ఖండిస్తూ ఎమ్మిగనూరు పట్టణంలో హఫీస్(మర్కస్) మసీద్ ఆధ్వర్యంలో మౌన ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ.. పాకిస్తాన్ ఉగ్రవాదులు హిందువులపై జరిపిన ఉగ్రవాదుల దాడిని తమ ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ కవ్వింపు చర్యలకు పాల్పడిన పాకిస్తాన్ పై కఠిన చర్యలకు పూనుకోవాలని కోరుతున్నామన్నారు. ప్రశాంతంగా ఉండే ప్రాంతాల్లో ముష్కరులు వివిధ ప్రాంతాల్లో దాడులకు పాల్పడడం ఎంతో విచారకరమన్నారు. ముష్కరణ వెంటనే శిక్షించాలని,ముస్లింలు, హిందువులు బాయ్ బాయ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యూసుఫ్ మౌలానా, ఇమ్రాన్ మౌలానా సయ్యద్ చాంద్, ఫారుక్, అల్తాఫ్, మెకానిక్ బాషా అందరూ పాల్గొన్నారు.

# రైతు కళ్ళల్లో ఆనందం

### 6 నెలలుగా రైతన్నల పొలాల్లో వేగంగా విద్యుత్ వెలుగులు

### గత ప్రభుత్వ హయాంలో మండల వ్యాప్తంగా విద్యుత్ ఇంజనీర్ లేక రైతుల అవస్తలు..ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక చొరవతో రైతుల హర్షం

**చిలమత్తూరు ఏప్రిల్ 25 సూర్య న్యూస్ :** మండల వ్యాప్తంగా రైతన్నల బోరు భావులకు నూతన విద్యుత్ సర్వీసులు నూతన ట్రాన్స్ఫార్మర్ ల ఏర్పాటు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నారు గత ప్రభుత్వ హయాంలో 2 సంవత్సరాలుగా అప్లికేషన్ లు పేరుకుపోయాయి కూటమి అధికారంలోకి వచ్చాక నూతన ఏఈ గా జూనియర్ ఇంజనీర్ జయవర్ధన రెడ్డి అదనపు బాధ్యతలు చేపట్టారు.ఆయన వాచక స్వయంగా పెండింగ్ లో ఉన్న అప్లికేషన్ ల వివరాలతో ఎప్పటికప్పుడు స్థానిక నాయకులు ప్రజాప్రతిలతో సంప్రదించి యం ఎల్. ఏ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపి పై అధికారుల సమన్వయం తో మండలం లో రైతుల సమస్యలు తీరుస్తు రైతున మన్ననలు పొందుతున్నారు.గతం లో నూతన విద్యుత్ సర్వీసులు మంజూరు కావాలంటే చెప్పులు అరిగేలా తిరిగేవాళ్లు కానీ నేడు నూతన విద్యుత్ సర్వీసులు కొరకు అప్లై చేసిన మరుసటి దినం ఏఈ రైతుల పొలాల్లో ప్రత్యక్షం అయి వెంటనే ఎస్టిమేట్ సిద్ధం చేస్తున్నారు.నూతన ఏఈ బాధ్యతలు స్వీకరించిన తరువాత 89 ట్రాన్స్ఫార్మర్ లు మండలానికి వచాయి అందులో 40 ట్రాన్స్ఫార్మర్ లు ఫిట్టింగ్ కూడా





అయ్యాయి మిగిలినవి కూడా త్వరలో రైతులకు అందుబాటులోకి వస్తాయి,గతం లో పని చేసిన అధికారులు ఎవరు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు,అలాగే మండల కేంద్రం లో 1993 తరువాత ఒక్క ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయలేదు మండల కేంద్రం వేగంగా అభివృద్ధి చెందినది విద్యుత్ సర్వీసులు పెరిగాయి కానీ ఒక్క ట్రాన్స్ఫార్మర్ కూడా నూతనంగా వేయలేదు కానీ నూతన ఏఈ వచ్చాక 100 కెవి రెండు ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేసి లో వోల్టేజ్ సమస్య ను తీర్చారు, నేను బాధ్యతలు చేపట్టిన తరువాత ఏం ఎల్ ఏ మా ఉన్నత అధికారుల సమన్వయం తో 90 ట్రాన్స్ఫార్మర్ లు వచాయి 40 ట్రాన్స్ఫార్మర్ లు రైతులకు ఫిట్టింగ్ చేశాం మిగిలిన ట్రాన్స్ఫార్మర్ లు కూడా కొంచం కండక్టర్ కేబుల్ కొరత ఉండటం వల్ల ఆలస్యం అవుతంది త్వరలో అవి కూడా రైతులకు అందుబాటులో వస్తాయి,మండల వ్యాప్తంగా ఏ రైతులు కొత్త కనెక్షన్ కావాలన్న నేరుగా మీసేవ కేంద్రాల్లో బుక్ చేసుకుని తనను సంప్రదించాలని వీలైనంత త్వరగా రైతులకు కనెక్షన్ మంజూరు చేస్తాము అని ఆయన తెలిపారు.

### టీడిపి కార్యాలయం లో

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**ఆలూరు ఏప్రిల్ 25 సూర్య న్యూస్ :** ఆలూరు టీడిపి ఇంచార్జ్ కార్యాలయంలో సిఎం చంద్రబాబు నాయుడు ,రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు. ప్రతి



శుక్రవారం గ్రీవెన్స్ ప్రజావేదిక. నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలూరు టీడిపి ఇంచార్జీ వీరభద్ర గౌడ శుక్రవారం ఉదయం10.00 గంటలకు టిడిపి పార్టీ కార్యాలయంలో కర్నూలు జిల్లా తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి వాల్మీకి సురేంద్ర నాయుడుచిత్రపటానికిపూలమాలవేసి.నివాళులర్పించారుటిడిపి ఇన్చార్జి శ్రీ వీరభద్ర గౌడ్ అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక. గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి విన్నతులను స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ఆలూరు మండల కన్వీనర్ అశోక్ యాదవ్, ఏబిసి చైర్మన్ బెల్డోన కిష్టప్ప, గుమ్మనూరు నారాయణ, తిమ్మయ్య, రామ్నాథ్ యాదవ్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, సర్పంచులు టిడిపి కార్యకర్తలు,క్లస్టర్ ఇన్చార్జిలు,బూత్ కన్వీనర్లు,వార్డు నంబర్లు వివిధ హోదాలో ఉన్న మరియు అలాగే నియోజకవర్గంలో కూటమి నాయకులు ఈ కార్యక్రమాన్ని పాల్గొన్నారు.

### ఇక్ఫాయ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ 17వ డాక్టోరల్ థీసిస్ కాన్ఫరెన్స్‌కు

## బండారి ధనుంజయ ఎంపిక

**దేవనకొండ ఏప్రిల్ 25సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పొట్లపాడు గ్రామానికి చెందిన బండారి ధనుంజయ కడప జిల్లాలోని యోగివేమన యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్



ఎకనామిక్స్ విభాగంలో ప్రొఫెసర్ శ్రీనివాసులు బైనేని గారి దగ్గర "భారత దేశంలోని గ్రామాలలో ఉపాధి పెరుగుదల" అనే అంశంపై పిహెచ్డి రీసెర్చ్ చేస్తున్నట్లు తెలిపారు. అయితే హైదరాబాదులోని ఇక్ఫాయ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ మరియు ముంబై ఇందిరా గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ రీసెర్చ్ ఆధ్వర్యంలో మే 22 మరియు 23 తేదీలలో 17వ డాక్టోరల్ థీసిస్ కాన్ఫరెన్స్ జరగనుంది. అయితే ఈ సమావేశాలకి దేశ విదేశాల్లో మరియు రిజర్వ్ బ్యాంక్ అలాగే ప్రపంచ బ్యాంకు వంటి సంస్థల నుంచి ఎకనామిస్టులు, ప్రొఫెసర్లు, నిపుణులు పాల్గొననున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశాలలో బండారి బండారి ధనుంజయ "ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రెవెన్యూ ఆదాయం వ్యయం మూలధన ఆదాయం వ్యయం వాటి లోటు సమస్యలపై ఆర్థిక క్రమశిక్షణ ఎలా" అనే అంశంపై ప్రసంగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశాలకు పొట్లపాడు వాసి అయిన బండారి ధనుంజయ ఎంపిక కావడం పట్ల డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ మరియు గ్రామస్తులు, స్నేహితులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా దర్బార్

### జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట ఏప్రిల్ 25సూర్య న్యూస్:** ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ నిర్వహించినటు జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం జగ్గంపేట రావులమ్మ నగర్



లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వింటూ ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

### ఛలో వరంగల్..భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభను

## విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 25 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణము రెడ్డికాలనీ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ విజయవంతంపై మిర్యాలగూడ పట్టణ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశము నిర్వహించారు. ఇట్టి సమావేశానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హాజరై ప్రసంగించారు.బి ఆర్ ఎస్ పార్టీ 25 వ వసంతములోకి అడుగుపేడుతున్న సందర్భంగాబి ఆర్ ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభను ఎల్కతుర్తి క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించడానికి సన్నద్ధమైన విషయం అవగతమే, అందులో భాగంగా



మిర్యాలగూడ నుంచి పెద్దఎత్తున సభకు తరలి వెళ్ళి విజయవంతం చేయాలని క్యాడర్ కు పిలిపునిచ్చారు. కార్యక్రమములో యడవెల్లి శ్రీనివాస రెడ్డి,అన్నబీమోజు నాగార్జున చారి,నల్లమోతు సిద్ధార్ధ,ఎండి.మాక్దూమ్ పాషా, మాజీద్,షెహనాజ్ బేగం, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్,ఎండి. ఇలియాస్ ఖాన్,తలకొల శ్రీధర్ రెడ్డి, సాధినేని శ్రీనివాస్ రావు, కుందూరు శ్యామ్ సుందర రెడ్డి, దినేష్,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడకు డాక్టర్. పాల్ దినకరన్ రాక

### మే9వ తేదీ నుండి11వరకు శాంతి ప్రార్థనా పండుగలు...పోస్టర్ ఆవిష్కరణ క్రైస్తవ నాయకులు

**కాకినాడ బ్యూరో ఏప్రిల్ 25సూర్య న్యూస్** లూక్ మెమోరియల్ పీస్ టెంపుల్ ఆధ్వర్యంలో మే 9,10,11 తేదీలలో కాకినాడ మెక్లారిన్ హై స్కూల్ గ్రౌండ్ లో "శాంతి ప్రార్థనా పండుగలు"జరుగుతున్నాయని బిషప్ యెల్చూరి విద్యాసాగర్ అందరినీ ఆహ్వానించారు. గురువారం కాకినాడ న్యూ లైఫ్ క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్లో రెవ. డాక్టర్.యెల్చూరి పాపారావు అధ్యక్షతన శాంతి ప్రార్థనా పండుగలు పోస్టర్ ఆవిష్కరణసభ జరిగింది.ఈ సందర్భంగా స్టేట్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ బిషప్ ప్రతాప్ సిన్హామిషన్ టు ది నేషన్ డైరెక్టర్ బిషప్ ఏల్చూరి పాపారావు, సిటిసి డైరెక్టర్ బిసప్ విలియమ్స్,సివైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ రెవ.మూర్తి రాజు పాత్రికేయులతో మాట్లాడుతూ మెక్లారిన్ గ్రౌండ్స్ లో మూడు రోజులు నిర్వహించనున్న శాంతి ప్రార్థన మహోత్సవాలకు ముఖ్య అతిథిగా కారుణ్య డీమ్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ పాల్ దినకరన్ తో పాటు వారి కుటుంబ సభ్యులు హాజరవుతారన్నారు. ఎంతో మంది ఆయన ప్రసంగాలతో దేవుని రక్షణ పొందారని లక్షలమంది జీవితాల్లో వెలుగులు నింపే విధంగా ఆయన ప్రసంగాలు ఉంటాయన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల నుంచి పాస్టర్లు,యూత్ సభ్యులు







అధిక సంఖ్యలో తరలి వచ్చి దైవాశీర్వాదాలు పొందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ జోసెఫ్ బెన్నీ ,రాజమండ్రి పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ రెవ.టాటా విక్టర్,ఏఐసిసి జనరల్ సెక్రెటరీ రెవ.స్టీఫెన్ ఆనంద్, బిషప్ విలియమ్స్,సీనియర్ పాస్టర్ రెవ.జాన్ బెంజ్,జిల్లా పాస్టర్ ఫెలోషిప్ జనరల్ సెక్రెటరీ రెవ. శీరం ఐజాక్,నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు మోసా అబ్రహాం, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జంగా గగారిన్,మిస్సా విజయ్ కుమార్, రెవ.మోజెస్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# లింగాల లో ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ

**లింగాల ఏప్రిల్ 25సూర్య న్యూస్:** ప్రపంచ మలేరియా దినోత్సవం ను పురస్కరించుకొని, లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అవగాహన కార్యక్రమం, ర్యాలీ ఘనంగా




నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డాక్టర్: సుభాషిణి మెడికల్ ఆఫీసర్, అధ్యక్షత వహించారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య హాజరై, మలేరియా వ్యాధి నివారణపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ జరగ్గా, అందులో వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు , అంగన్వాడీ కార్యకర్తలు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ర్యాలీలో దోమ కాటుకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలి, దోమకాటు ఆరోగ్యనికి చేటు, మంచి నీటిలోనే దోమ గుడ్లలు పెడుతాయి, ప్రతి శు క్రవారం డ్రైడే పాటించాలి వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కలిగించబడింది. ఇంటింటికీ వెళ్లి మలేరియా లక్షణాలు, రోగనిర్ధారణ, నివారణ చర్యల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ సందర్భంగా డాక్టర్ సుభాషిణి మాట్లాడుతూ: మలేరియా నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రతి ఇంట్లో శుభ్రత, నీటి నిల్వలపై జాగ్రత్తలు పాటించాలి. ఏ చిన్న లక్షణం కనిపించినా వెంటనే పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలి అని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమములో సి.హెచ్.ఓ. శివరాం పి.హెచ్.ఎన్. కుసుమ కుమారి, సూపర్ వైజర్ హషియా బేగం, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ కుమార్ యాదవ్, ఆరోగ్య కార్యకర్తలు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా ఇంటిని కాపాడండి మహా ప్రభు

**వరద శ్రీధర్ లేబూరు మల్లికార్జున్ మమ్మల్ని మోసం చేశారు**

**బంధువు అని సహాయం చేస్తే మాకు నిలువు నీడ లేకుండా చేశారు**

**నెల్లూరు ఏప్రిల్ 25 సూర్య న్యూస్:** బంధువు అనే సహాయం చేస్తే మాకు నిలువు నీడ లేకుండా చేశారని గండవరం అనిల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు..శుక్రవారం స్థానిక





ప్రెస్ క్లబ్ నందు పత్రిక విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు మండలం చిన్న తోపు గ్రామంలో లేబూరు మల్లికార్జున్ వరద శ్రీధర్ నమ్మకంగా ఉంటూ తన కుటుంబ అవసరాల నిమిత్తం తన చేపల చెరువు ఫీడు నిమిత్తం తన వద్ద బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో 15 లక్షలు రూపాయలను తీసుకోవడం జరిగిందని అప్పటినుంచి వాటికి వడ్డీలు కట్టకుండా బ్యాంకుకి అసలు కట్టకుండా తప్పించుకు తిరుగుతూ ఉన్నారని చెప్పారు. అయితే వరద శ్రీధర్ అతని వ్యాపార అభివృద్ధి కొరకు పావని ఆక్వా ఫీట్ కి బ్యాంకు గ్యారంటీ కింద 20 లక్షలు తీసుకున్నారని మొత్తం కలిపి 35 లక్షలు బ్యాంకు లో ఇప్పుడు అప్పు ఉందని చెప్పారు ఆ తర్వాత 2017లో పావని ఆక్వా సీడ్ ఫారం యొక్క ఐసిఐసిఐ బ్యాంకులో మార్చుకోవడం జరిగింది అని అన్నారు. ఈ విధంగా బ్యాంకు మార్చుకునే సమయంలో నాకు అదే అమౌంట్ అని చెప్పి నాకు తెలియకుండా మరో 20 లక్షలు వారద శ్రీనివాస్ విత్ డ్రా తీసుకున్నట్టు తెలిసిందని చెప్పారు... అయితే ఇప్పుడు ఈ విధంగా తీసుకున్న దానివల్ల మొత్తం 55 లక్షలు అయిందని వీరు ఇరువురు కొంత కాలం బ్యాంకు చెల్లించవలసిన వడ్డీలు చెల్లించకపోవడంతో బ్యాంకు వారు మా ఇంటి జత చేయడానికి నోటీసులు అంటించేందుకు వచ్చారు అని ఆవేదన చెందారు. ఈ విషయం లేబురు మల్లికార్జున్ మరియు వారద శ్రీనివాలకు అడగ గా వారంలోపు మొత్తం కట్టేస్తామని చెప్పి లేబూరు మల్లికార్జున్ ఐపీ పెట్టి పారిపోయారన్నారు. వరదరా శ్రీనివాస్ తీసుకుని అమౌంట్ కట్టకుండా నాకు లేబూరు మల్లికార్జున్ అమౌంట్ ఇవ్వాలి అంతను ఇస్తే గాని నేను కట్టను అంటూ రివర్స్ గా మాట్లాడుతున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. సదర విషయమై మాకు న్యాయం చేయాలని ఎస్పీకి కలెక్టర్ కు ఫిర్యాదు అందించిన వాటిపై ఇంకా పరిష్కారం కాలేదని చెప్పారు. దయంచి మా ఇంటిని వేలం వెయ్యకుండా కాపాడాలి మహాప్రభువు అంటూ చేతులు జోడించి వేరుకున్నారు.

## ఓటు బాధ్యత మీదైతే..

# అభివృద్ధి బాధ్యత నాది

**కలగోడు సభలో ప్రభుత్వ విప్ కాలవ**

**రాయదుర్గం ఏప్రిల్ 25 సూర్య న్యూస్** ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాలవ శ్రీనివాసులుకు ఓటు వేసే బాధ్యత ప్రజలు తీసుకొంటే .ఈ ప్రాంత అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు సూచించారు. ప్రజల ఓటు బలంతోనే



నియోజకవర్గంలో అభి వృద్ధికి బాటలు పదు తున్నాయని స్పష్టం చేశారు. గుమ్మగట్ట మండలం కలగోడు గ్రామంలో ఉపాధిహా మీ కింద నిర్మించిన (గోకులం) పశు వులషెడ్ ను శుక్రవా రం ఆయన ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో కాలవ మాట్లాడుతూ.రాయదుర్గంలో అనేకమంది ఎమ్మెల్యేలు ఇదివరలో పనిచేసినా ఎవరు ఊహించని, చేయలేనంత అభివృద్ధి తన పదవి కాలంలో జరుగుతుండటం ఆనందానిస్తోందన్నారు. ఈ ప్రాంత ప్రజలు తనకు ఓటు ద్వారా ఇచ్చిన బలంతోనే ఇదంతా సాధ్యమవుతోందన్నారు. బిటిపికి పైనున్న కర్ణాటక నుండి నీరురావాలనే అంతా ఆలోచించారు తప్పా.ఏ ఒక్కరూ కింద నుండి వెళుతున్న క్రిష్ణ జలాలను ఎత్తిపోయవచ్చనే ఆలోచనే చేయలేదన్నారు. నెమకల్లుకు ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు వచ్చినప్పుడు ఇతరత్రా సమస్యలు విన్నవించటంతో పాటు ప్రధానంగా నీరివ్వాలనే కోరామన్నారు. నీరిస్తే ఈ ప్రాంత రైతులు బంగారు పంటలు పండిస్తారని ప్రముఖంగా కోరినట్లు తెలియచేసారు. బిటిపికి క్రిష్ణ జలాల తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని కోరామన్నారు. కేవలం ఒక మండలానికి రూ.వెయ్యి కోట్లు చంద్రబాబు తప్పా ఆ స్థానంలో ముఖ్యమంత్రిగా వేరే ఎవరున్నా... ఇచ్చేవారు కాదన్నారు. వెనుకపడ్డ ప్రాంతాభివృద్ధికి ఏదైనా చేయాలనే ఆయన తపన, పట్టుదలతో పాటు తనపట్ల ఆయనకున్న విశ్వసనీయత, సన్నిహితంతో అంగీకరించారన్నారు. వీటితో పాటు 36 సి కింద రూ.300కోట్లతో నర్సాపురం, భూపసంద్రం, ఆవులదట్ల ఉపకాలువ పనులకు ఆమోదముద్ర వేశారన్నారు. మరోవైపు మాల్యం ఉపకాలువ, హెచ్చెల్సీ ని అనుసంధానిస్తూ ఉంతకల్లు రిజర్వాయర్ నిర్మాణం చేపటాడతామన్నారు. వెనుకపడ్డ ప్రాంతాభివృద్ధికి ఏదడిగినా లేదనకుండా ఇచ్చే దేవుడులాంటి మనసున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి గా ఉండటం రాష్ట్రానికి గొప్ప వరమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కోటి నెరవేర్చుతూ వస్తున్నామన్నారు. ఎన్నికల ముందు చెప్పిన విధంగా సూపర్ 6 లోని కీలకమైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ రాబోయే జూన్ మాసం నుండి అమలు చేయనున్నట్లు తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, 15 ఏళ్ళు దాటినా బాలికలకు నెలకు రూ.1500 ఇస్తామన్న రెండు హామీలు మాత్రమే అమలు చేయాల్సి ఉంటోందన్నారు. పేదల కోసం ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

# ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమైన చర్య

**- ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్**

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 25 సూర్య న్యూస్:**








జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం,బైసారన్ ప్రాంతంలో 28 మంది పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి హేయమైన చర్యగా భావించి దాడికి వ్యతిరేకంగా ముక్తకంఠంతో ఖండిస్తున్నామని ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్, మరియు గుమ్మనూరు నారాయణ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి వారి కుటుంబంతో పాటు యావత్ భారతదేశంలో విషాదాన్ని నింపిందని, బాధిత కుటుంబాల వేదన ఖర్చు వేస్తోందని మరోసారి ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు కోరారు. మృతి చెందిన వారికి సంతాపం తెలిపారు. అలాగే తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి వాల్మీకి సురేంద్ర నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే రెండు నిమిషాల పాటు మౌనం పాటించి సురేంద్ర కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలు ఇన్చార్జి దృష్టికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం శుక్రవారం స్థానిక ఆలూరు లోని తెదేపా పార్టీ కార్యాలయంలో ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు పలు సమస్యలను ఇన్చార్జి దృష్టికి తీసుకువెళ్లారు. వీరభద్ర గౌడ్ సానుకూలంగా స్పందించి పలు సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వారికి సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఏఎస్ఎస్ గ్రూపు తయారు చేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలూరు తెదేపా మండల కన్వీనర్ అశోక్ యాదవ్,ఏబీసీ చైర్మన్ బిల్లేన కిష్టప్ప,తిమ్మయ్య,రామ్నాథ్ యాదవ్ సీనియర్ నాయకులు కార్యకర్తలు సర్పంచులు టిడిపి కార్యకర్తలు కలెక్టర్ ఇంచార్జీలు బూత్ కన్వీనర్లు యూనిటీ ఇన్చార్జీలు వార్డు మెంబర్లు వివిధ హోదాలో ఉన్న మరియు నియోజక వర్గంలోని కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి విత్తన దుకాణాలను తనిఖీ చేసిన

# మండల వ్యవసాయ అధికారి

**సి.బెళగల్ ఏప్రిల్ 25 సూర్య న్యూస్** మండలంలోని పత్తి విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జి .మల్లేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం





వ్యవసాయ అధికారి గారు మండలంలోని ఓం శ్రీ నాగ సాయి ఏజెన్సీ, కిసాన్ మాల్ మరియు మన గ్రోమోర్ సెంటర్ల నందు పత్తి విత్తనాలను పరిశీలించారు. ఈ దుకాణాల యందు పరీక్షా నిమిత్తం పత్తి నమూనాలను శాంపుల్స్ తీసి విశాఖపట్నం మరియు తిరుపతి ల్యాబ్ నకు పంపు నట్లు వ్యవసాయ అధికారి తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మార్పీ ధరల కన్నా అధికంగా అమ్మినట్లయితే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోబడును అని వ్యవసాయ అధికారి ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఒక పత్తి విత్తనం ప్యాకెట్ 475 గ్రాములు మరియు ఒక పత్తి విత్తన ప్యాకెట్ ధర 901/- రూపాయలు అదేవిధంగా రైతులకు తప్పనిసరిగా రైతులకు రసీదు ఇవ్వాలని తెలిపారు. రైతులు కూడా పంట పూర్తి అయేంతవరకు ఆ పత్తి విత్తన ప్యాకెట్లను మరియు రసీదును భద్రపరుచుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఎక్కడైనా గాని లూజు పత్తి విత్తనాలు అమ్మిన వారి పైన కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఎంపీఈఓ వెంకటేశ్వర్లు మరియు డీలర్ సోదరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు రైల్వే టికెట్ కేంద్రం

# బుకింగ్ ఆఫీస్ ప్రారంభం

**బిట్రగుంట ఏప్రిల్0 25 సూర్య న్యూస్** బిట్రగుంట రైల్వే స్టేషన్ నందు బుకింగ్ ఆఫీసును పునహః ప్రారంభిస్తూ రైల్వే అధికారులు చర్యలు తీసుకోవడం శుభపరిణామం అన్నారు .ఈ





సందర్భంగా రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ మాట్లాడుతూ తాము చేసిన పోరాటాలు మరియు అధికారులకు రాసిన లేఖల ద్వారా, అలాగే నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి ప్రత్యేక చొరవ వల్ల ఎట్టకేలకు బిట్రగుంటలో రైల్వే రిజర్వేషన్ కౌంటర్ మరియు బుకింగ్ ఆఫీసును రైల్వే అధికారులు శనివారం నుండి అధికారికంగా ప్రారంభించనున్నారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే విధంగా బిట్రగుంట రైల్వే పరిశ్రమల మీద చర్యలు తీసుకోవాల్సిందిగా వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డికి అభ్యర్థించారు.

## ప్రభుత్వ తెలుగుభాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలోని

# పౌరాణిక నాటక ప్రదర్శన

**పామిడి ఏప్రిల్ 25 సూర్య న్యూస్** మండల పరిధిలోని గజరాంపల్లి గ్రామంలో గురువారం రాత్రి ప్రదర్శించిన ప్రభుత్వ సుజనాత్మక తెలుగు భాష సాంస్కృతిక శాఖ



ఆధ్వర్యంలోని సత్య హరిశ్చంద్ర అను పౌరాణిక రంగస్థల నాటకం చూప రుల హృదయాలను ఎంత గానో రమ్మింప జేసినది. ఈ సందర్భంగా స్వరరాగ నాటక కళా సమితి ఉచిత శిక్షణాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం దేవరాజు మాట్లాడుతూ పౌరాణిక రంగస్థల నాటకాలు దిన దినము గ్రీష్మకాల వాపి జలంబువలే అలుగంటిపోతున్న ఈతరుణంలో పేద కళాకారుల సహాయార్థం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉచిత నాటక ప్రదర్శనలు కల్పించిందని అందులో భాగంగా కళాసమితికి 10 నాటకములను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నరహరి, దేవరాజు, రమణమూర్తి, ఆంథోని, నారాయణరెడ్డి, హనుమంతరెడ్డి, సుధాకర్, చితంబరరెడ్డి, అరుణ కుమారి, నాగవేణి, మస్తాన్ తదితరులు నటించారు.గ్రామ పెద్దలు దేవరాజుకు బెస్ట్ సుబ్రహ్మణ్యంకు తదితరులకు ఘనంగా సన్మానించారు.

## నిరుపేద కుటుంబాలకు...

# భూమి పట్టాలు పంపిణీ

**ప్రభుత్వ భూములను కేటాయించి నిరుపేదలకు భూమి పట్టాలను అందజేయడం హర్షనీయం**

**శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్**

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 25 సూర్య న్యూస్** మిర్యాలగూడ మండలం లక్ష్మీ పురం గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ భూములను కేటాయించి వారికి భూమి







పట్టాలను మిర్యాలగూడ శాసన సభ్యులు అందజేశారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తోపాటు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ పాల్గొని లబ్ధి దారులకు పట్టాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు నా సర్వీస్ లో ఇలా నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి నిరుపేదలకు అందించిన ఎమ్మెల్యే నీ చూడటం ఇదే మొదటి సారి అని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిని అభినందించారు.జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఇలాటి కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమి పట్టాలు పొందిన ప్రతీ ఒక్క నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు.పైలెట్ ప్రాజెక్ట్ కింద లక్ష్మీపురం గ్రామంలోని అర్హులకు ఇల్లు లేని ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూర్ చేస్తామని అన్నారు. కార్యక్రమంలోఅధికారులు,కాంగ్రెస్ నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డ్ ఈకేవైసీ గడువు దగ్గర పడింది

**గుంతకల్లు ఏప్రిల్ 25 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేషన్ కార్డుదారులను అప్రమత్తం చేసింది. రేషన్ కార్డులో పేరు ఉండి ఈకేవైసీ చేయని వారు ఈ నెల 30లోగా పూర్తి చేసుకోవాలని సూచించింది. సంక్షేమ పథకాల అమలుకు రేషన్ కార్డు కీలకం కావడంతో ఈకేవైసీ తప్పనిసరి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్ల వద్ద ఈకేవైసీ నమోదు ప్రక్రియ అందుబాటులో ఉంది. ఐదేళ్లలోపు, 80 ఏళ్లు పైబడిన వారికి ఈకేవైసీ అవసరం లేదని తహసిల్దార్ ఎస్.రమాదేవి తెలిపారు.రేషన్కార్డుల ఈకేవైసీ పెండింగ్ గడువుకు పట్టుమని ఐదు రోజులే ఉంది.మార్చి 31వ వరకు ఉన్న గడువు ఏప్రిల్ 30 వరకు పొడిగించారు. అదీ చివరి దశకు వచ్చేసింది. గుంతకల్లు మండలంలో ఇంకా 9,440 మంది వేలిముద్రలు వేయాల్సి ఉంది.అయిదు సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్ కార్డు ఇస్తారు. కానీ వారి బయోమెట్రిక్ వేలిముద్రలు, కనుపాపలు నమోదు చేయరు. 2020లో ఇచ్చిన కార్డుల్లో పిల్లల పేర్లు చేర్చారు కానీ బయోమెట్రిక్



తీసుకోలేదు. ఇప్పుడు వీరి వయసు 5 నుంచి 10 సంవత్సరాల వరకు ఉంటుంది. ఇలాంటి వారందరూ ఆధార్ బయోమెట్రిక్ నమోదు చేసుకోవాలి. కానీ ఎక్కువ మంది చేసుకోలేదు. ఫలితంగా వీరి ఈకేవైసీ పెండింగ్లో ఉంది. హడావుడిగా రేషన్ దుకాణానికి లేదా ఈ-పోస్ యంత్రంలో ఈ-కేవైసీ నిమిత్తం వేలిముద్ర వేసేందుకు వస్తున్నారు. అయితే ఆధార్లో నమోదు చేయకపోవడంతో ఈకేవైసీ అవడం లేదు. ఇలాంటి వారు ఆధార్ కేంద్రానికి వెళ్లి బయోమెట్రిక్ నమోదు చేసుకుని అప్డేట్ చేయాలి. అప్పుడే ఈకేవైసీ పూర్తవుతుంది.అయిదు సంవత్సరాల పైబడిన పిల్లల ఆధార్ ప్రధానంగా బయోమెట్రిక్ను అప్డేట్ చేసు కోవాలి. తపాలా కార్యాలయాలు, కొన్ని సచివాలయాల్లో ఆధార్ అప్డేట్ చేస్తున్నారు. వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేస్తే ఈ నెలాఖరులోగా రేషన్కార్డు ఈ-కేవైసీ చేసుకోవచ్చు. అన్నీ సక్రమంగా ఉంటే సరికొత్త తరహాలో రేషన్కార్డు త్వరలో ప్రజలందరూ అందుకుంటారు.

## స్థలాల కోసం పేదలు...
# రిలే నిరాహార దీక్షలు

**చిలమత్తూరుఏప్రిల్ 25సూర్య న్యూస్:** మండల వ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు గృహాలు మంజూరు చేయాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్



కార్యాలయం వద్ద పేదలు రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జడ్పీ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా కోడూరు పంచాయతీ పరిధిలోని 805, 805-6, 805-7 సర్వే నెంబర్లలో దాదాపు 200 మంది ఇల్లు లేని పేదలు తాత్కాలిక గుడిసెలు నిర్మించుకుని అక్కడే నివాసం చేస్తున్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని, హైకోర్టు తీర్పుని కూడా గౌరవించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మే 5వ తేదీన జిల్లా వ్యాప్తంగా కంటి పట్టాల కోసం పోరాడుతున్న పేదలందరినీ కలుపుకొని ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్న ఏ ఒక్క సంక్షేమ పథకము అమలు చేయడమే కాకుండా గత ఒకటిన్నర సంవత్సరం నుండి పేద ప్రజల ఇళ్ల స్థలాల కోసం తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉన్నారని అన్నారు. తక్షణమే ఇళ్ల పట్టాలతో పాటు గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, బలాపురం వెంకటేష్, రమేష్, నందీష్, ఇళ్ల స్థలాల పోరాటం నాయకులు నరసింహ, సదాశివరెడ్డి, నాగరాజు, అశోక్ రెడ్డి, నాగరాజు, రహమతుల్లా, రామాంజి, నారాయణప్ప, రజియా భాను, గోపాలప్ప, నరసింహప్ప, అలివేలమ్మ, సరస్వతమ్మ, అంజి, నాగమణి, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

**పెద్దవడుగూరు ఏప్రిల్ 25 సూర్య న్యూస్** దేశంలో ఉన్న మత సామరస్యాన్ని చూసి ఓర్వలేకనే ఉగ్రవాదులు జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో దాడులకు తెగబడ్డారని సీపీఐ




సీనుయర్ నాయకులు వైసూర్య నారాయణరెడ్డి సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్, ఆగ్రహన్ని వ్యక్తం చేశారు. మండలంలోని కిష్టపాడు గ్రామం నందు ఉగ్రవాదుల దిష్టి బొమ్మను సిపిఐ ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగినది కాశ్మీర్ లోని పహల్గామ్‌లో అమాయకులైన టూరిస్టులను చంపడము చాలా ధుర్మార్గము, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే ఈ దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. దేశంలో ప్రజల ఐక్యతను దెబ్బతీసేందుకు ఉగ్రవాదులు ఇలా కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయక టూరిస్టులను చంపి కాశ్మీర్ ప్రాంతంలో అలజడు లు సృష్టించాలని చూశారని ధ్వజమెత్తారు. ఇది ఒక పిరికిపందచర్యగా దేశ ప్రజలు భావిస్తున్నారన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం తగిన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కాశ్మీర్ లో నెలకొన్న భయానక పరిస్థితుల నుంచి బయటపడేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో రాజకీయాలను పక్కనపెట్టి అన్ని పార్టీలు ఐక్యంగా ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నిలబడాలని స్పష్టంచేశారు. ఈకార్యక్రమంలో సిపీఐ మండల సహాయ కార్యదర్శి పోలారంగస్వామి, రైతుసంఘము నీయోజకవర్గ అద్యక్షులు ఆదినారాయణ, అల్లాబకాష్ ,ముత్యాలరెడ్డి, ఆదిరంగారెడ్డి, రంగస్వామి, చారు వెంకటరాముడు, బద్రీ రామాంజినేయులు, నారాయణ, ప్రజా సంఘాల నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కూలి యాప్ తొలగించాలి..

**రైల్వే పోర్టర్ల వినతి**

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 25 సూర్య న్యూస్** మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో రైల్వే శాఖలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ రైల్వే కూలీ యాప్ ను తొలగించి రైల్వే పోర్టర్లకు



వృత్తి రక్షణ కల్పించాలని కోరుతూ జాతీయ పోర్టర్ల సంఘం ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ సూపర్డెంట్ తారకేశ్వర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మంగ్య నాయక్, అశోక్ మాట్లాడు తూ 20 ఏళ్ల క్రితం రైల్వే శాఖ ఎంపిక చేసి ఆయా రైల్వేస్టేషన్లో పోర్టర్ల్ని నియమించారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా రైల్వే శాఖని నమ్ముకుని పని చేస్తున్న పోర్టర్లను రెగ్యులర్ చేసి శాఖలో ఉద్యోగాలు కేటాయిం చాలని కోరారు. ప్రైవేట్ యాప్ కారణంగా పోర్టర్లకు కనీస ఉపాధి కోల్పోయే పరిస్థితి దాపరించిందన్నారు. వృద్ధులు దివ్యాంగులకు బ్యాటరీ రిక్షాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్, సైదా నాయక్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## కడప నగరాన్ని పరిశుభ్రంగా...
# ఉంచుదాం ...ఎమ్మెల్యే

**కడప బ్యూరో ఏప్రిల్ 25 సూర్య న్యూస్** నగరంలోని కాగితాల పెంట నుండి 43వ డివిజన్ లో మన కడప - స్వచ్ఛ కడప అనే కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే రెడ్డప్పగారి





మాధవి ఆధ్వర్యంలో నిర్వహిం చారు ఈ సందర్భంగా కడప నగరంలో ప్రతి డివిజన్ పరిశు భ్రంగా ఉండాలని, మురుగు కాలువల్లో చెత్త పేరుకు పోయి రోగాలు ప్రబలకుండా ఉండా లన్న సంకల్పంతో మున్సిపల్ అధికారులను వెంటపెట్టుకొని మన కడప స్వచ్ఛ కడప కార్యక్రమాన్ని నిర్వహిస్తూ మురుగు కాలువలు,చెత్త నిర్వ హణ, శానిటేషన్ పనులపై ఆయా డివిజన్లలోనే సమీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా నేడు కాగితాల పెంట 43వ డివిజన్ పర్యటనలో రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కడప ఎమ్మెల్యే %ం% మున్సిపల్ మరియు శానిటేషన్ అధికారులు , డివిజన్ ఇంచార్జ్ మరియు టిడిపి నాయకులు ప్రజలు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.

# బిటిపికి పూర్వ వైభవం తెస్తాం...

**రైతు జీవితాల్లో వెలుగులు నింపుతాం...బిటిపి రైతులకు ప్రభుత్వ విప్ కాలవ భరోసా**

**రాయదుర్గం ఏప్రిల్ 25 సూర్య న్యూస్** భైరవానితిప్ప ప్రాజెక్టుకు క్రిష్ణ జలాలతో పూర్వ వైభవం తీసుకొస్తామని రైతాంగానికి ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. బిటిపి కింద ప్రస్తుత సీజన్లో సాగైన పంట పొలాలను శుక్రవారం ఆయన సందర్శించారు. చేతికొచ్చిన వరి పంటను పరిశీలించి దిగుబడిపై సంబంధిత రైతులతో ముచ్చటించారు. ఏకరాపై 45 -50 బస్తాల ధాన్యం రావచ్చని రైతులు వివరించారు. ఈసారి చివరి ఆయకట్టు వరకు నీటిని తీసుకెళ్లడం జరిగిందని, సాగుదారులు ఆనందంగా ఉన్నారని ఎమ్మెల్యే కాలవ వెల్లడించారు. 1960- 70 ప్రాంతంలో ఏటా బిటిపి కింద దాదాపు 16వేల ఏకరాలకుపైగా సాగైయ్యే దన్నారు. ఆ తరువాత వర్షాభావ పరిస్థితులు, ఇతరత్రా కారణాలతో ప్రాజెక్టులో నీటి లభ్యత తగ్గుతూ వచ్చిందన్నారు. క్రమంగా సాగు విస్తీర్ణం ఏటా కుచించుకుపోతొందన్నారు. గత 15 ఎల్లా నుండి పరిస్థితి మరింత దారుణంగా మారిందన్నారు. సాగు నీరందక బీడు భూములు దర్శన మిస్తున్నాయన్నారు. పంటల్లేక రైతులు, వ్యవసాయ కూలీలు వలస వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. బిటిపి పరివాహక



ప్రాంతం నుండి నీటి లభ్యత తగ్గిపోతున్న విషయాన్ని 2014-19 మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు దృషికి తీసుకెళ్లామన్నారు. హంద్రీనీవా నుండి క్రిష్ణ జలాల తరలింపు ద్వారా సమస్యకు పరిష్కారించాలని కోరామన్నారు. రైతు సమస్యలను ఆయన విశాల హృదయంతో ఆలోచించి జీడిపల్లి నుండి క్రిష్ణ జలాల తరలింపుకు ఆమోదముద్ర వేశారన్నారు. 2018లో రూ.968 కోట్ల వ్యయంతో బడ్జెట్ ఆమోదింప జేసుకుని పనులు ప్రారంభించామన్నారు. గత టిడిపి పాలనలోనే 25 % నుండి 30% వరకు పనులు పూర్తి చేయగా ఆ తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ బూటకపు హామీలతో ఐదేళ్లు తట్టెడు మట్టి కూడా ఎత్తికుండా కాలయాపన చేశారన్నారు. తాజాగా చంద్రబాబు న్యాయ కత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్ళీ పనులు ప్రారంభించడం జరుగుతోందన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలో 114 చెరువులకు, రాయదుర్గం నియోజకవర్గంలో బిటిపికి నీరందించే ఈ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారన్నారు. చంద్రబాబు నెమకల్లు పర్యటనలో ఈ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. తనతో పాటు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పలుమార్లు ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రికి విన్నవించామన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లోపు మిగిలిన పనులు పూర్తిచేసి బిటిపికి క్రిష్ణ జలాలు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. రైతులు ప్రభుత్వం పై పెట్టుకున్న నమ్మకాన్ని ఆచరణలో నిజం చేస్తామని భరోసా ఇచ్చారు.

## నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా వై ఓ నందన్



**ఉదయగిరి ఏప్రిల్ 25సూర్య న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ గా పూర్తి స్థాయిలో బాధ్యతలు తీసుకున్న వై ఓ నందన్ ని ఆయన సన్నిహిత మిత్రులైన నెల్లూరు జిల్లా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గాజులపల్లి రామిరెడ్డి మరియు ఉదయగిరి జిల్లా సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ దస్తగిరి అహ్మద్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గౌస్ బాషా మరియు సైఫ్ శుక్రవారం అభినందించి సన్మానించారు .ఈ సందర్భంగా పలు విషయాలను ప్రస్తావిస్తూ వారి స్వగ్రామమైన ప్రకాశం జిల్లా పామూరు మండలం గ్రామ ఇన్నిమెర్ల గ్రామ అభివృద్ధి గురించి పలు అంశాలపై చర్చించారు.

## వీధి కుక్కలు చెత్త మురికి కాల్వ
# సమస్య పరిష్కారం

**: బిజెపి నాయకులు మిరియాల అంజి**

**ధర్మవరం ఏప్రిల్ 25 సూర్య న్యూస్** పట్టణం లో 40 వ వార్డు తారకమపురం పెద్దమ్మ గుడి వీధి నందుమరియు సచివాలయం దగ్గరలో వీధి కుక్కల సమస్య ఉందని రోజు





రోజుకి ఐదుగురిని నలుగురిని వీధి కుక్కలు కరవడం జరుగుతున్నది అన్ని ,చెత్త మరియు మురికి కాలువల సమస్య ఉందని స్థానిక బిజెపి పార్టీ నాయకులు మిరియాల అంజి కు 40. వార్డు ప్రజలు తెలపడంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ఆదేశాల మేరకు మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కి వార్డులో సమస్యలు వివరించడం జరిగినది వార్డు లో సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ హామీ ఇవ్వడం జరిగినది, మరియు మంత్రి కార్యాలయం ఇంచార్జ్ హరీష్ బాబు కి ఫోన్ చేసిన వెంటనే స్పందించి. పట్టణంలోని పిచ్చి కుక్కలు. మరియు వీధి కుక్కలు తరలించడానికి మంత్రి సత్యకుమార్ చొరవతో గుట్ట కిందపల్లి లో ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలిపారు. తక్షణం స్పందించి చర్యలు తీసుకున్న మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు కి 40 వార్డు ప్రజలు మరియు పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మలేరియా నిర్మూలన
# మన అందరి బాధ్యత...

**డాక్టర్ ఎన్.పూజ**




**జగ్గంపేట ఏప్రిల్ 25 సూర్య న్యూస్:** మండలం లో రాజ పూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ ఎన్. పూజ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్స వం నిర్వహించారు. రాజపూడి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ పూజ వారి యొక్క సిబ్బందితో మలేరియా వ్యాప్తి మరియు నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. మలేరియా అంతం -మనందరి పంతం అంటూ నినదించారు. మలేరియా నిర్మూలన -మనందరి బాధ్యతని డాక్టర్ పూజ అన్నారు.

## రైతుల క్రాప్ లోన్ల కు వడ్డీ కట్టించుకుని
# కొత్త లోన్లు రెన్యువల్ చేయాలి

**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకట రాముడు యాదవ్**

**యాడికి ఏప్రిల్ 25 సూర్య న్యూస్ :** మండలంలోని రైతులు అతివృష్టి అనావృష్టి కారణాల వల్ల రైతుల పంటలు సాగుచేసి తీవ్రంగా నష్టపోయారని ఖరీఫ్ పంట రుణాలు రెన్యువల్



చేయడానికి మండలంలోని రైతులం దరికీ నాలుగు శాతం వడ్డీ కి లోన్ కట్టించు కోవాలని రైతులకు క్రాఫ్ లోన్లు రెన్యువల్ చేయాలని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఎకరానికి 50,000 చేసి రైతులకు వడ్డీ కట్టించుకుని భూమి ఉన్న ఎడల క్రాఫ్ లోన్ పెంచి రైతులకు న్యాయం చేయాలని యాడికి కెనరా బ్యాంకు మేనేజర్ కు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి, సిపిఐ నాయకులతో కలిసి డిమాండ్ చేశారు. రైతులకు అగ్రికల్చర్ గోల్డ్ లోన్లు పూర్తి మొత్తం కట్టించుకోకుండా రెన్యువల్ చేయాలని బ్యాంకు రైతులకు రక్షణ కల్పించే విధంగా తోడ్పడాలని బ్యాంకు ఉన్నతాధికారులను సిపిఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, పట్టణ కార్యదర్శి చిన్న కుల్లాయి రెడ్డి, పట్టణ సహాయ కార్యదర్శి వెంకటస్వామి, చేనేత మండల సహాయ కార్యదర్శి చారు ఆంజనేయులు, సిపిఐ సీనియర్ నాయకులు పుట్లూరు నరసింహులు, వెంకటరమణ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ...
# మలేరియా దినోత్సవం ర్యాలీ

**హిందూపురం ఏప్రిల్ 25 సూర్య న్యూస్** ప్రపంచ వ్యాప్తంగా సుమారు అరులక్షల పై చిలుకు మరణాలకు కారణం దోమలేనని, 2012 సంవత్సరం లోనే ఆరులక్షల మరణాలు





ప్రపంచవ్యాప్తంగా జరిగాయని, ఇందులో ఆఫ్రికన్ దేశాలలోనే ఎక్కువని, కావున దోమ ల నిర్మూలన, వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కలిగించ వలసిన అవసరం ఎంతైనా ఉందని హిందూ పురం రూరల్ పరిధిలోని బేవినహళ్లి వైద్యాధికా రిణి పద్మజ, లక్ష్మీపురం ఆరోగ్య కేంద్రం ఇంచార్జి వైద్యధికారిణి అయిషా తస్నీమ్ పేర్కొన్నారు. బేవినహళ్లి మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లక్ష్మీపురం ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్బంగా నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా చీకున్ గున్య, ఫైలేరియా వ్యాధులగురించి అవగాహన కలిగించారు. దోమల నిర్మూలన గురించి ప్రజల భాగస్వామ్యం గురించి విపులంగా తెలియజేశారు. సిబ్బంది పుర వీధులగుండా దోమ పుట్టకూడదు - దోమ కుట్ట కూడదంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బేవినహళ్లి పిహెచ్సి వైద్యాధికారి మంజునాథ్, ఎం పి హెచ్ ఈ ఓ. మల్లప్ప, సూపర్వైజర్లు రమణ, కళావతి, ఏఎన్ఎంలు లక్ష్మీ, రోజా, నారాయణమ్మ, జగదీష్, ఆశా వర్కర్ అరుణ తోపాటు లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అదేవిదంగా లేపాక్షి మండల కేంద్రం లొ ప్రపంచ మలేరియాదినోత్సవము పురస్కరించుకొని లేపాక్షి పురవిధులగుండా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలొ డాక్టర్ లు, ఆరోగ్యసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్ర దాడి హేయమైన చర్య :నిడిమామిడి విష్ణు నారాయణ

**ధర్మవరం ఏప్రిల్ 25 సూర్య న్యూస్** 2025 ఏప్రిల్ 22న పహల్గామ్‌లోని బైసరన్ గడ్డి మైదానంలో పర్యాటకులపై జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడిలో జమ్మూ %ం% కాశ్మీర్‌లో అమాయక పౌరులను దారుణంగా ఊచకోత దేశాల భద్రతకు ముప్పు కలిగిస్తుంది. ఉగ్రవాద దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన బాధితుల్లో యువ జంటలు, పిల్లలతో సెలవుల్లో ఉన్నవారు, విదేశీయులు మరియు ఇటీవల వివాహం చేసుకుని సెలవులో ఉన్న 26 ఏళ్ల భారత నావికాదళ అధికారి ఉన్నారు,జమ్మూ %ం% కాశ్మీర్ ప్రజలతో పాటు బాధితుల కుటుంబాలకు మా ప్రగాఢ సంఘీభావాన్ని తెలియజేస్తున్నాము, పౌరులపై జరిగిన దారుణమైన దాడి ద్వారా ఊహించలేని బాధలు మరియు గాయాలకు గురయ్యారు. జమ్మూ %ం% కాశ్మీర్‌లో ప్రజాస్వామ్య ప్రక్రియను పక్కదారి పట్టించే ఉద్దేశ్యంతో ఈ మారణహోమం నిర్వహించబడిందని ఈ క్రూరమైన హత్యలలో పాల్గొన్నవారు పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని జమ్మూ %ం% కాశ్మీర్ ఆర్థికవ్యవస్థను నాశనం చేయాలని కోరుకుంటున్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం దీనిని మతపరమైన సమస్యగా మార్చడానికి ప్రయత్నిస్తున్న మతతత్వ శక్తుల చేతుల్లో సరైన భద్రత రక్షణ లేకుండా సరిహద్దు దేశాల ప్రజలు ఉన్నారు. జమ్మూ కాశ్మీర్ ప్రజలు మరియు భారత ప్రజలు మరణించిన మరియు గాయపడిన పర్యాటకుల కుటుంబాలకు సంఘీభా వంగా ప్రభుత్వాలు అండగా నిలబడాల్సిన అవసరం



ఉన్నది,భారత ప్రభుత్వం మరణించిన మరియు గాయపడిన వారికి వారి కుటుంబాలకు పరిహారం ఇవ్వటం కట్టుదిట్టమైన రక్షణ చర్యలను చేపట్టటం తక్షణం నిర్వహించాల్సి నటువంటి అవసరం ఉన్నది హత్యలు మరియు నిరంతర సరిహద్దు ఉగ్రవాదం ద్వారా కాశ్మీర్ సమస్యకు పరిష్కారం సాధ్యం కాదని సాధ్యమైనంత వరకు శాంతియుత పరిష్కారము జరగవలసి ఉన్నది అని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ భావిస్తుంది, క్షతగాత్రులను ఆదుకోవడంతో పాటు దేశ భద్రత, పటిష్టమైనటువంటి రక్షణ బాధ్యతలు భారత కేంద్ర ప్రభుత్వం వెంటనే తీసుకోవాలని విష్ణు నారాయణ కోరారు.

సూర్య



# ఏకంగా మున్సిపల్ రోడ్డే స్వాహా..!

### 70 లక్షలకి అమ్మకానికి పెట్టారు..!

**నెల్లూరు ఏప్రిల్ 25 సూర్య న్యూస్** వెంగళరావు నగర్ కొత్త శివాలయం రోడ్ లో శివాలయం కి సమీపాన మున్సిపల్ రోడ్ నే ఇంటి స్థలం గా మార్చిన వైనం దిగ్భ్రాంతికి



గురి చేస్తోంది. శివాలయం రోడ్డు నుంచి తూర్పు వైపు మున్సిపల్ పార్కు కు వెళ్లే వీధి పడమరన ఉదయగిరి రోడ్ నుండి ఫారెస్ట్ సమీపాన వచ్చే వంద అడుగుల రోడ్డు కనెక్షన్ ఉండే ఈ వీధిని ఇంటి ప్లాట్ గా మార్చివేసిన వైనం వెలుగులోకి వచ్చింది. ఇటీవల వరకు వీది అంచున ఉన్న తమ ప్లాట్ పిట్ట గోడను వీధి స్థలం లో సగానికి పైగా జరిపి దాదాపు వంద అంకణాలను తమ స్వాధీనం లోకి ఆక్రమణ దారులు తెచ్చుకోవడం గమనార్హం. ఈ విధంగా రోడ్ ను బ్లాక్ చేస్తూ ఆక్రమించిన స్ధలంను అపుడే అమ్మకానికి కూడా పెట్టినట్లు సమాచారం.మారుమూల ప్రాంతాల లో ఓ ఐదారు అడుగులు ఆక్రమిస్తే హడావిడి చేసే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన మైన శివాలయం రహదారి పక్కన మున్సిపల్ పార్కు కి కలిపే రహదారి ని ఆక్రమిస్తుంటే సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం ఏమి చేస్తుందో అర్థంకాని పరిస్థితే. ఈ రహదారి ఆక్రమణ వెనుక సూత్రధారులు ఎవరో బహిరంగ పరిచి రోడ్డు ని ఆక్రమించకుండా చర్యలు తీసుకోవడం లో జాప్యం ఎందుకనే ప్రశ్న అందరీ లో ఉంది.

# ఆదివాసి ఉద్యోగులపై వేధింపులు సహించం

### ఆదివాసి సంఘాల డిమాండ్

**పినపాక ఏప్రిల్ 25 సూర్య న్యూస్ :** నియోజకవర్గం పరిధిలోని పలు ప్రభుత్వ పలు శాఖల్లో విధులు నిర్వహిస్తున్నటువంటి ఆదివాసి ఉద్యోగులపై లంబడి,గిరిజననేతరులు



పలు రకాల ఆగడాలతో ఆదివాసి చిరు ఉద్యోగులపై వేధింపులకు గురి చేస్తున్నారని ఆదివ్వాసీ సంఘాల నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసీ చిరు ఉద్యోగులు, ఉద్యోగం చేయలేని పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే ఎస్టీ లంబాడి, గిరిజనేతరులపై ప్రత్యక్ష పోరాటం చేయవలసి వస్తుందని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా జేఏసీ అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర హెచ్చరించారు. ఎంతో నిబద్ధతో విధులు నిర్వహిస్తున్న చిరు ఉద్యోగులను వత్తుళ్లకు లోనైయ్యేవిధంగా వ్యవహరించే తీరు సరి కాదన్నారు. ఉద్యోగ బాధ్యతను సక్రమంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఆదివాసి చిరు ఉద్యోగులకు ఎటువంటి కష్టం వచ్చినా అండగా ఉంటామన్నారు. శృతి మించి వారి ఆగడాలతో ఏ ఒక్కరికి ఎటువంటి ఇబ్బంది కలిగిన తమ ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలకి శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

## టీటీడీ కళ్యాణ మండపంకు శంకుస్థాపన చేసిన

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**జగ్గంపేట/యు కొత్తపల్లి ఏప్రిల్ 25సూర్య న్యూస్:-** పిఠాపురం నియోజవర్గం యు కొత్తపల్లి మండల హెడ్ క్వార్టర్ లో తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం



నిర్మాణానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, టీటీడీ పాలక మండలి సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మంగళ వాయిద్యాలతో, వేద పండితుల మంత్రోచ్చారణతో ఘనంగా స్వాగతం పలికి అనంతరం భూమి పూజ చేసి శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ రూరల్ శాసనసభ్య పంతం నానాజీ, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మ రెడ్డి శ్రీనివాస్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ ఉగ్రదాడికి నిరసన వ్యక్తం చేసిన

# జగ్గంపేట ముస్లిం సోదరులు

**జగ్గంపేట ఏప్రిల్ 25 సూర్య న్యూస్:** పహల్గామ్ ఉగ్రదాడికి నిరసనగా జగ్గంపేటలోని సున్ని జామియా మసీద్ లో శుక్రవారం మధ్యాహ్నం నల్ల రిబ్బన్లు, జండాలతో ముస్లింలు



సోదరులు నిరసన వ్యక్తం చేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ గఫూర్ ఆధ్వర్యంలో కాశ్మీర్ లో టూరిస్ట్ భారతీయులను కాల్చి చంపిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ గఫూర్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం లక్ష్యరయ్య తోయిబా, మిలిటెంట్లు,పాకిస్తాన్ తీవ్రవాదులు భారతీయ విహారయాత్రికులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మంది ప్రాణాలు తీసిన ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన భారతీయులందరికీ కుల, మతాలకు అతీతంగా భారతీయులంగా ప్రగాఢ సంతాపం, సానుభూతిని వ్యక్తం చేశారు.పాకిస్తాన్ తీవ్రవాదులు చేసిన ఈ యొక్క దాడిని ఇండియన్ ముస్లింలుగా మేమంతా ఖండిస్తున్నామన్నారు. పాకిస్తానీ మీద పోరాడదానికి ఇండియన్ ముస్లిం గా మేమంతా సిద్ధంగా ఉన్నామన్నారు.. ప్రతి కుటుంబం నుంచి ఒక ముస్లిం కుర్రవాడిని ఇచ్చి పాకిస్తానీలను మట్టు పెట్టడానికి, పాకిస్తాన్తో పోరాడడానికి సిద్ధంగా ఉన్నామని జగ్గంపేట ముస్లిం సోదరుల తరుపున తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులు పట్ల ఎంత కఠినంగా వ్యవహరించినా ముస్లిం సమాజమంతా వెనుకుంటుందని వెల్లడి.ఈ కార్యక్రమంలో సున్ని జామియా మస్జిద్ కమిటి అధ్యక్షులు షేక్ ఆరిఫ్, ఉపాధ్యక్షులు డాక్టర్ బాషా,సెక్రటరీ షేక్ రెహమాన్,జాయింట్ సెక్రటరీ యమ్.డి.ఇబ్రహీం,ట్రెజరర్ షేక్ మొహిద్దీన్,సభ్యులు షేక్ వలీ,యమ్.డి. ఖాజా,షేక్ ఖాజు మొహిద్దీన్,షేక్ దాదా,యమ్.డి. ఖలీల్,షేక్ అలీషా,షేక్ నన్ను,షేక్ మీరాషా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన...

# చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

### మత్తు పదార్థాల వినియోగం, గంజాయి సాగు, అమ్మకం చేస్తే కఠిన చర్యలు తప్పవు:ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు ఏప్రిల్ 25సూర్య న్యూస్ :** జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన







చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ (%బీజాం=ణ%) సమావేశాన్ని నిర్వహించారు. గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం, నియంత్రణ చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీ ల్లో విస్తృత ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు..గంజాయి మొక్కలు తినిపిస్తే ఎద్దులకు బలం వస్తుందని పొలాల్లో సాగు చేస్తున్నట్లు తెలిసిందని ఎస్పీ తెలుపగా, విలేజ్ అగ్రికల్చర్ అధికారులు, హార్టికల్చర్ అధికారులతో పొలాల్లో గంజాయి సాగుపై వెతికించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు..అలాగే అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి, గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉండే గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.. వచ్చే విద్యా సంవత్సరం నుండి మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి పాఠశాలల్లో వ్యాస రచన, వక్తృత్వ పోటీలు, ర్యాలీలు, ప్రతిజ్ఞ ల ద్వారా విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు. బస్సులు, వాహనాల ద్వారా మత్తు పదార్థాల రవాణాను పూర్తిగా అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రవాణా, ఆర్టీసీ అధికారులను ఆదేశించారు..డ్రగ్ అడిక్షన్ సెంటర్ లు పనిచేస్తున్నాయా అని కలెక్టర్, ఎస్పీ వైద్య శాఖ అధికారులతో ఆరా తీశారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం, గంజాయి సాగు, అమ్మకం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎద్దులకు తినిపిస్తే బలమని మిరప పంట మధ్యలో గంజాయి సాగు చేస్తున్నారని తెలిసిందని, వ్యవసాయ శాఖ అధికా రులు గంజాయి సాగు చట్టపరంగా నేరం అనే విషయం పూర్తిగా అర్థమయ్యేలా రైతులకు అవగాహన కల్పించాలని ఎస్పీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు.. కర్నూలు ఆదోని ఎమ్మిగనూరు పట్టణ ప్రాంతాల శివార్లలో ముళ్ళ పొదలు, పాడుపడిన భవనాలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, చీకటి లేకుండా వీధిలైట్లు వేయించాలని ఎస్పీ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. కర్నూలు నగరానికి సంబంధించి ప్రధానంగా హంద్రీ నది చుట్టూ ఉన్న ముళ్ళ పొదలు తొలగించాలని ఎస్పీ సూచించారు..విద్యా సంవత్సరం మొదలు కాగానే విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని డీఈవో ను ఆదేశించారు.. పోలీస్‌శాఖతో పాటు ఇతర శాఖల అధికారులు 11 మందితో ఒక కమిటీ ఏర్పాటు చేసి, మాదక ద్రవ్యాల నియంత్రణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.సమావేశంలో జడ్పీ సీఈవో నాసర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డిటీసీ శాంత కుమారి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ కుమార్, డిఎంహెచ్ఓ శాంతి కళ, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా అంతం మనతోనే..


**మహానంది ఏప్రిల్ 25 సూర్య న్యూస్** దోమకాటు వల్ల వచ్చే మలేరియా ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎం పి హెచ్ ఈ ఓ



హుస్సేన్ రెడ్డి అన్నారు. మహానంది మండలం కేంద్రం యం. తిమ్మాపురం గ్రామంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా చలి వణుకుడితో కూడిన జ్వరం రావడం కొన్ని సందర్భాల్లో ప్రాణాంతకంగా మారుతుంది. కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితులు ఉన్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి ఏడాది ఏప్రిల్ 25వ తేదీన అన్ని దేశాల్లో ప్రపంచ మలేరియా దినోత్సవం జరుపుకోవాలని పిలుపునిచ్చిందన్నారు.మలేరియా అంతం మనతోనే అనే థీమ్ ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. కొన్ని సంవత్సరాలనుంచి మలేరియా కేసులు తగ్గాయి అన్నారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ అమీనాబి, రాజు, ఆరోగ్య కార్యకర్త భార్గవి, అరుణ,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న తాళిబొట్టు గొలుసు అప్పగింత

**మహానంది ఏప్రిల్ 25 సూర్య న్యూస్** మహానంది పుణ్యక్షేత్రానికి కర్ణాటక రాష్ట్రానికి చెందిన రాజేశ్వరం అనే భక్తురాలు స్వామి అమ్మవార్ల దైవదర్శనార్థమై వచ్చారు. శుక్రవారం



కోనేరులో స్నానం ఆచరిస్తుండగా బంగారు తాళిబొట్టు గొలుసును పోగొట్టుకున్నారు. బయటికి వచ్చి గుర్తించగా బంగారు గొలుసు కనిపించకపోవడంతో, ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే ఆయన స్పందించి స్థానిక గిరిజన యువకులతో వెతికించి, దొరికిన బంగారు తాళిబొట్టు గొలుసును బాధిత మహిళకి అందజేశారు. దీంతో వారు ఆలయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రెడ్డి వారి గంగ్గిరెడ్డి మరణం

# పార్టీకి తీరని లోటు

### పురం వై ఎస్ ఆర్ సి పి ఇంచార్జి వేణురెడ్డి

**హిందూపురం ఏప్రిల్ 25సూర్య న్యూస్** నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండలం కంచిసముద్రం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రెడ్డి వారి గంగిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న



వైసీపీ నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి కంచిసముద్రానికి వెళ్ళి, గంగిరెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.గంగిరెడ్డి మరణం పార్టీ కి తీరని లోటు అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల కన్వీనర్ నిసార్, వైస్ ఎంపీపీ అంజన రెడ్డి, చౌడి రెడ్డి, గంగి రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా వ్యక్తి కి గాయాలు

### -తిరుపతికి రెఫర్ చేసిన వైద్యులు

**చౌడేపల్లి ఏప్రిల్ 25 సూర్య న్యూస్ :** మండలం లోని చిట్రెడ్డిపల్లి కి చెందిన వసంతపల్లి శ్రీనివాసులు కుమారుడు వసంతపల్లి నిరంజన్(16)సొంతపని పైన సొంత ఆటోలో చౌడేపల్లికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో



వేగంగా వెళ్తూ ఆటోను అందు చేయలేక హనుమంతరాయని చెరువు కట్టపై ఆటో బోల్తా కొట్టినది.ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న వాళ్ళ కు ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు, ఆటోతడుపు చున్న నిరంజన్ కు మాత్రం ఎడమచెయ్యి విరిగినది. తలకు బలమైన గాయాలు కావడం తో చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో ప్రథమ చికిత్స అందించి మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి, మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.

## కంచి విశ్వవిద్యాలయంలో ప్రవేశాలు 27న...

# కాకినాడ చల్లా కళ్యాణ మండపంలో అవగాహన సదస్సు

**కాకినాడ బ్యూరో ఏప్రిల్ 25 సూర్య న్యూస్** కంచిలోని రామకోటి యూనివర్సిటీకి చెందిన చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేట్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్స్ ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కంచి పీఠం ప్రతినిధి వేద పురోహితులు ఆకెళ్ళ మురళీకృష్ణ శర్మ తెలిపారు. దీని నిమిత్తం యూనివర్సిటీ విశ్వవిద్యాలయ యాజమాన్య అధ్యాపకులతో ఈ నెల 27 తేదీన కాకినాడ విద్యుత్ నగర్లో ఉన్న చల్లా కళ్యాణమండపంలో ఉదయం 10 గంటల నుంచి ఐదు గంటల వరకు అవగాహన సదస్సు చేసేందుకు ప్రవేశాల దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. శుక్రవారం చల్లా కళ్యాణమండపంలో ఆకెళ్ళ మురళీకృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ విశ్వవిద్యాల యంలో విద్యార్థులకు ధర్మం ఎలా ఉండాలో జీవితంలో ఎలా ఉన్నత స్థితికి చేరాలనేది క్రమశిక్షణకు సంబంధించి విద్యను నేర్పుతారన్నారు. ఇంజనీరింగ్ విద్యతోపాటుగా ఇంకా ఎంసీఏ, ఎంబీఏ, ఎంటెక్ వంటి విద్య



నిమిత్తం యూని వర్సిటీలో విద్యను బోధిస్తారన్నారు. అలాగే విద్యార్థులకు ఉపకరణాలు హాస్టల్ వంటి సదుపాయాలు ఈ కంచి పీఠం ఆధ్వర్యంలో జరిగే ఈ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల్లో విద్యను అభ్యసించడం ద్వారా ధర్మం, మంచి అలవాట్లు కలుగుతాయన్నారు. తద్వారా వారు ఉన్నత స్థితికి చేరి ఉద్యోగంలో రాణించవచ్చని చెప్పారు. అలాగే తిరుపతిలో కంచి పీఠం ఆధ్వర్యంలో పాఠశాలలో బ్రాహ్మణ బాలికలకు ఉచిత విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే కంచి ఆధ్వర్యంలో సివిఎస్ సిలబస్ చెన్నై, పాదిలి, ఇంకా తెలంగాణ వంటి ప్రాంతాలలో ఉన్న పాఠశాలలో విద్యను బోధిస్తున్నట్లు మురళీకృష్ణ చెప్పారు. కంచి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు చేరి తమ ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకెళ్ళ మురళీకృష్ణ తెలిపారు.ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘం నాయకులు చల్లా నిరంజన్ శ్రీనివాస్, దేవత పుత్రరావు, సరిపెల్ల శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# పురం లో నూతన వీధి లైట్లు ఏర్పాటు



**హిందూపురం ఏప్రిల్ 25 సూర్య న్యూస్** హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణంలో ధర్మపురం నందు క్రొత్త వీధి దీపాలు ఏర్పాటు చేసిన మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ వీధి దీపాలు లేక ప్రజలు, రాత్రి సమయంలో వాహనదారులు ఇబ్బంది పడుతు న్నారని పని చేయని వీధి లైట్లు తొలగించి వాటి స్థానంలో క్రొత్త వీధి లైట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆయుబ్, టిడిపి బీసీ సెల్ దుర్గా నవీన్, అసిస్టెంట్ ఇంజనీర్ జనార్ధన్, సచివాలయం సెక్రటరీ సంతోష్, టీడీపీ నాయకులు రాయపాటి మారుతి ప్రసాద్, మాజీ ఎంపీటీసీ అంజి , అశ్వత్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మే 10న జాతీయ మెగా లోక్ అదాలత్

**అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ**

**హిందూపురం ఏప్రిల్ 25 సూర్య న్యూస్:** ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు మే 10వ తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ తెలిపారు. రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకు న్నందుకు లోక అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు. చెక్ బౌన్స్, భూతగాదా, బ్యాంక్, మున్సిపాలిటీ తదితర కేసులతోపాటు రాజీ కాదగిన క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవచ్చు అన్నారు. మే 10వ తేదీ ఉదయం 11 గంటలకు జాతీయ మెగా లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# కావలి సీనియర్ సివిల్ జడ్జిగా ఏ గీత వాణి

**శుక్రవారం బాధితుల స్వీకరించిన సీనియర్ సివిల్ జడ్జి వాణి**

**సత్కరించిన సీనియర్ న్యాయవాదులు**



**కావలి ఏప్రిల్ 25 సూర్య న్యూస్** సాధారణ బదిలీ లో భాగంగా అనంతపురం జిల్లా ధర్మవరం సీనియర్ సివిల్ జడ్జిగా విధులను నిర్వర్తించి ట్రాన్స్ఫర్ మీద కావలి సీనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన ఏ .గీత వాణి శుక్రవారం బాధ్యత లు శ్రీకరించారు. ఈ సందర్భంగా కావలి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాటా సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జనరల్ సెక్రెటరీ మిట్ట సల్ల జయప్రకాష్ సీనియర్ న్యాయవాది కలికి శ్రీనివాసరెడ్డి ట్రెజరర్ అభిషేక్ మరియు న్యాయవాదులు మర్యాదపూర్వకముగా కలసి పుష్పగుచ్ఛమును అందించి దుస్సాలువాతో సత్కరించరు. విరి వీరి వేంట పలువురు న్యాయా వాదులు ఉన్నారు.

## భూభారతి చట్టంపై రైతులకు...

# అవగాహన సదస్సు

**భూభారతి చట్టంతో రైతుల భూములకు భద్రత,భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం**

**లభిస్తుంది:ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**మిర్యాలగూడటౌన్ ఏప్రిల్ 25సూర్య న్యూస్** నియోజకవర్గం పరిధిలోని అడవిదేవులపల్లి, దామరచర్ల,మిర్యాలగూడ, వేములపల్లి మండలాలలో నిర్వహించిన భూభారతి చట్టంపై





రైతులకు అవగాహన సదస్సు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చట్టంలోని సెక్షన్లు,వాటి వివరాలను రైతులకు వివరించారు.ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ధరణి స్థానంలో కొత్త చట్టం తీసుకొస్తామని చెప్పి, కేవలం ఏడాది కాలంలోనే భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు.గతంలోని బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ధరణి వ్యవస్థ వల్ల ఎన్నో అవకతవకలు చోటుచేసుకున్నాయని అన్నారు.రైతులకు న్యాయం జరగలేదన్నారు.ధరణి ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని,ఇప్పుడు భూభారతితో అన్ని సమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రతీ గ్రామానికి రెవెన్యూ అధికారులు నేరుగా వచ్చి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణతోనే మలేరియా దూరం. డాక్టర్ బాబు

**అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి బాబు**

**రుద్రవరం ఏప్రిల్ 25 సూర్య న్యూస్** దోమల నివారణతోనే మలేరియాను దూరం చేయవచ్చు అని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బాబు తెలిపారు.శు




క్రవారం నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ప్రజలకు మలేరియా జ్వరాలపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామములో ర్యాలీ ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మలేరియా జ్వరము ప్లాస్మోడియా అనే పరాన జీవి ద్వారా ఇన్ ఫెక్ట్ అయిన ఆడ అనాఫిలిస్ అనే దోమ కాటు ద్వారా మలేరియా సోకుతుందన్నారు. మలేరియా సోకిన వ్యక్తికి లక్షణాలు చలి, వణుకు, ఒళ్ళు నొప్పులతో కూడిన విపరీతమైన జ్వరము రోజు మార్చి రోజు రావడం, చెమటలు పట్టడం వంటి లక్షణాలు కలిగి ఉంటే వెంటనే సంబంధిత ఆశా కార్యకర్తల దగ్గరికి వెళ్లి ఆర్ డి టి కిట్ల ద్వారా రక్త పరీక్ష చేయించుకొని వ్యాధి నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలన్నారు. మలేరియా నిర్ధారణ అయిన వెంటనే ప్లాస్మోడియం వైవాక్స్ అయినచో 14 రోజులు మరియు ప్లాస్మోడియం ఫాల్సి ఫారం ఆయనచో మూడు రోజులు చికిత్స పొందాలని తెలిపారు. మలేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించాలని, ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటలకే తలుపులు కిటికీలు మూసివేయాలి, మురుగునీరు చేరినచోట వేస్ట్ ఆయిల్ నీటిపై చల్లాలన్నారు. ఇలా ప్రతిరోజు చేసినట్లయితే దోమలను రాకుండా నివారించవచ్చని డాక్టర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# మద్యం పాలసీ విధానాలపై మాజీ సీఎం విప్లవాత్మక మార్పు తెచ్చారు

**చంద్రబాబు నాయుడు చేస్తున్న అబద్ధపు ప్రచారాల మీద ధ్వజం:ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**

**నెల్లూరు ఏప్రిల్ 25 సూర్య న్యూస్** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు మద్యం మాఫియా కి వ్యతిరేకంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో పారదర్శకంగా ఉండేలా ఒక మంచి మార్పుని తీసుకు వచ్చారు. అద్భుతమైన మద్యం పాలసీ మీద చంద్రబాబు నాయుడు తనకి అలవాటు అయిన అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.దీనికి సంబందించి గత 2024 సెప్టెంబర్ లో ఒక కేసుని ఫైల్ చేసి అక్టోబర్ లో 20 డిస్లరీలపై దాడులు జరిపి 8 నెలలు సి ఐ డి విచారణ చేసి..ఒక్క ఎవిడెన్స్ కూడా టిడిపి ప్రభుత్వం సంపాదించలేకపోయిందని దుయ్యబట్టారు.గత మద్యం పాలసీ విధానాలపై వాసుదేవ రెడ్డి, సత్య ప్రసాద్ రెడ్డి వద్ద తప్పుడు వాంగ్మూలాలను నమోదు చేసి ఆ కన్ఫెషన్ స్టేట్మెంట్ ఆదారంగా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పై అక్రమ కేసు నమోదు చేసి అరెస్టు చేశారని ఆరోపించారు గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఇదే వాసుదేవ రెడ్డి ఇచ్చిన కంప్లైంట్ తో టిడిపి ప్రభుత్వం చేసిన మద్యం కుంభకోణంలో చంద్రబాబు నాయుడుని %ూ%3 గా పేర్కొంటూ సిఐడి కేసు నమోదు చేసిందన్నారు. ఆ కేసుకు సంబంధించి సిఐడి దగ్గర పూర్తి ఆదారాలు ఉన్నాయని అన్నారు .ఈరోజు ఆ కేసును పక్కదారి పట్టించేందుకే..అదే వాసుదేవ రెడ్డి, సత్య ప్రసాద్ రెడ్డి తో.. తప్పుడు వాంగ్మూలాలు నమోదు చేయించి డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా వైస్సార్సీపీ మీద అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో మద్యం దుకాణాల్లో కేవలం క్యాష్ ట్రాన్సాక్షన్స్ మాత్రమే జరిగాయని. టిడిపి ప్రజల్లో అవాస్తవాలను ప్రచారం చేయడం దుర్మార్గం అన్నారు.వైసీపీ ప్రభుత్వంలో మద్యం దుకాణాల్లో నిబంధనలకు అనుగుణంగానే క్యాష్ ట్రాన్సాక్షన్ తో పాటు ఆన్ లైన్ ట్రాన్సాక్షన్ అన్నింటిని అందుబాటులో ఉంచామని అన్నారు .క్యాష్ కలెక్షన్ వస్తే ఏ రోజు కలెక్షన్ ని ఆ రోజు బ్యాంకు లో సదరు షాపు లోని ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ ఏపీ ఎస్బిసి లో డిపాజిట్ చేయడం 100% జరుగుతుంది. ఇది వాస్తవం ఇప్పుడు టిడిపి ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా ఇది కాదు అని చెప్పగలరా,నిరూపించగలరా అని ప్రశ్నించారు .అది మానేసి ఈరోజు వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన మద్యం పాలసీ విధానాలను తప్పు పట్టడమే పనిగా టిడిపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు.టిడిపి ప్రభుత్వం పదేపదే అబద్ధాలు చెబుతూ అదే నిజమనే భ్రాంతిలో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తుందన్నారు.



**సాఫ్ట్ వెర్ గురించి:** మద్యం పాలసీ విషయంలో గతంలో టిడిపి తీసుకువచ్చిన ప్రైవేటు సిటెల్ సాఫ్ట్వేర్ ను జగన్మోహన్ రెడ్డి రద్దుచేసి ప్రభుత్వ షాపులకు అనుగుణంగా అద్భుతమైన విశిష్ట సాఫ్ట్వేర్ తీసుకొచ్చి.మద్యం పాలసీని మరింత పారదర్శకంగా నిర్వహించారని తెలిపారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం కూడా అదే సాఫ్ట్ వెర్ ని ఉపయోగిస్తావుంది. దీని మీద కూడా అసత్యాలు మాట్లాడుతున్నారు టిడిపి ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా బెల్టు షాపులను తీసుకువస్తే. జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత 43 వేల బెల్ట్ షాపులను రద్దు చేశారని గుర్తు చేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క కొత్త డిస్లరీలను కాని, కొత్త బ్రాండ్ ని కూడా తీసుకురాకుండా. ఉన్న అన్ని డిస్లరీలను కొనసాగించింది.గతంలో టిడిపి ప్రభుత్వం తన స్వంత మనుషులు అయిన 4 డిస్లరీలను 50% పైగా స్టాకు ప్రొక్యూర్ మెంట్ చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం మద్యం షాపుల్లో ప్రతి ఒక్క మద్యం సీసా ను స్కానింగ్ చేసి మరి పూర్తి పారదర్శకంగా అమ్మకాలు జరిపేమన్నారు.ఆ డేటా కూడా ఇప్పుడు ప్రభుత్వం దగ్గర ఉంది. ఆ పద్దతి టీడీపీ ఎప్పుడు అమలు చేయలేదు. అంతా దోపిడీ మాత్రమే జరిగింది.టిడిపి ప్రభుత్వంలో ఉన్న 4300 మద్యం షాపులను.. జగన్మోహన్ రెడ్డి ఇళ్ల మధ్యన, మసీదులు, దేవాలయాల దగ్గర ఉండే వాటిని తొలగించి కేవలం 2934 షాపులకు కుదించి.. మద్యం నిత్యం అందుబాటులో ఉండకూడదు అన్న కారణంతో అమ్మకాలు జరిపారని తెలిపారు.జగన్మోహన్ రెడ్డి గతంలో ప్రభుత్వ మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి.. 20,000 మందికి ఉపాధి కల్పించారని తెలిపారు.కూటమి ప్రభుత్వం మద్యం పాలసీ విషయంలో అక్రమాలకు పాల్పడ్డమే కాకుండా మద్యాన్ని విచ్చలవిడి చేసిందని ఆరోపించారు.ఈరోజు ప్రజలు వద్దు అని మొత్తుకుంటున్నా టి డి పి ప్రభుత్వం వినకుండా ఇళ్ల మధ్య, అపార్ట్మెంట్ల వద్ద, దేవాలయాలు స్కూలు మసీదులు ఉండే ప్రాంతాల్లో విచ్చలవిడిగా మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి.. ప్రజలను ఇబ్బంది గురి చేస్తున్నారని ఆరోపించారు.మద్యం షాపుల్లో అనధికారికంగా పర్మిట్ రూములు పెట్టి .24లి 7 అంటే రాత్రి సమయంలో సైతం అమ్మకాలను ప్రోత్సహిస్తూ మద్యం అమ్మకాల్లో దుకాణదారులకు 20 % పెంచి టార్గెట్లు పెడుతూ మద్యం విచ్చలవిడిగా దొరికే లాగా ఈరోజు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. దీంతో మద్యం తాగే వారు ఎక్కువయిపోయి ఇళ్లల్లో వస్తువులు, మంగళ సూత్రాలు. కుదువ పెట్టి తాగుతూ జీవితాలను నాశనం చేసుకుంటు న్నారని అన్నారు.టిడిపి తీసుకొచ్చిన మద్యం విధానాల వలన మద్యం విచ్చలవిడిగా దొరకడంతో శాంతి భద్రతలు క్షీణించి రోడ్లపైనే హత్యలు చేసుకునే పరిస్థితికి ఆంధ్రప్రదేశ్ చేరుకుందన్నారు.ఈరోజు చంద్రబాబు ప్రభుత్వంలో మద్యం పాలసీ విధానంలో పూర్తిగా అవకతవకలకు పాల్పడుతూ టిడిపి నేతలు తమ జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు.గతంలో చంద్రబాబుపై సిఐడికి వాసుదేవ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తే ఈరోజు అదే వాసుదేవరెడ్డి, సత్య ప్రసాద్ ల వద్ద తప్పుడు వాంగ్మూలాలు నమోదు చేసి..మూడు వేల కోట్ల అవినీతి జరిగిందని కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పై తప్పుడు కేసు బనయించారన్నారు.ఇలా కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. నేతలపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కేసులు నమోదు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతుందన్నారు.ఇలాంటి కేసులకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బెదిరేది లేదని చట్టపరంగా అన్ని ఎదుర్కొంటామని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయవలసి వస్తుందనే..కారణంతో టిడిపి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా ఇలాంటి సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తుందని దుయ్యబట్టారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూస్తాం

**- ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాంలీల**





**హొళగుంద ఏప్రిల్ 25 సూర్య న్యూస్:** వేసవిని దృష్టిలో ఉంచుకొని మండలంలోని గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడతామని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాంలీల అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మండలంలోని ముదటమాగి, హొన్నూరు,నాగరికనివి, హొన్నూరు కొట్టాల గ్రామాలను పరిశీలించారు. అలాగే ముదటమాగి కొత్త గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులతో ఒక కిలోమీటర్ మేర పైపులైను ఏర్పాటు చేసి పదివేల లీటర్ల ట్యాంకును నిర్మిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే మిగతా గ్రామాలలో నీటి సమస్యపై పంచాయతీ సెక్రటరీలను ఆరా తీసి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాజ్ కుమార్, ఆయా గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం



**సీతారామపురం ఏప్రిల్ 25 సూర్య న్యూస్** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎంపీహెచ్ఈఓ మజీద్ మాట్లాడుతూ మలేరియా అంతము మనతోనే అనే నినాదముతో అందరిలో మార్పు వస్తే మలేరియా అంతమవుతుందని తెలిపారు. దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ ఫ్రై డే డ్రై డే పాటించాలని, నీరు నిలువ లేకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడాలని, కిటికీ లకు మెష్ లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. జ్వరము వచ్చిన వెంటనే ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్ష చేయుంచుకోవాలన్నారు. ఈ కార్య క్రమములో ఎంపీహెచ్ఏ లు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆశా వాలంటీర్లు పాల్గొన్నారు.

# మనుషుల జీవితాలలో పశువులు అంతర్భాగం

**పశు వైద్యాధికారిని ప్రశంసిస్తున్న ఎంపీడీవో భాగ్యలక్ష్మి**





**రుద్రవరం ఏప్రిల్ 25 సూర్య న్యూస్** మనుషుల జీవితాలలో పశువులు వారి జీవనాభివృద్ధికి ఒక అంతర్భాగంగా నిలుస్తాయని ఎంపీడీవో భాగ్యలక్ష్మి అన్నారు . శుక్రవారం పశువైద్య దినోత్స వం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు గిడ్డయ్య ఆదేశాల మేరకు స్థానిక పశువైద్యశాల ఆవరణ%శీ%లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీడీవో భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పాడి పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించి పశు పోషణ దృష్టి పెట్టాలన్నారు. పశు పోషణలో రైతులు ఎంతో అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. అనంతరం మూగజీవాలకు మెరుగైన వైద్య సేవలను అందించిన పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాపకు ప్రభుత్వం అందించిన ఎన్నో ప్రశంశ పత్రాలను అభినందనలు గుర్తుకు చేస్తూ ఆయనను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ నాయక్, ఏవో సుబ్రహ్మణ్యం, సీనియర్ అసిస్టెంట్ షద్రక్ బాబు, జేబీవో దుర్గాప్రసాద్, పశు వైద్య సంచార సిబ్బంది, ఏ హెచ్ ఏ లు, గోపాల మిత్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమం






**హొళగుంద ఏప్రిల్ 25 సూర్య న్యూస్:** ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని మలేరియా అంతం మనతోనే అనే నినాదంతో అందరిలో మార్పు వస్తే మలేరియా అంతమవుతుందని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ న్యూటన్, రాధాలు అన్నారు. ఈ సందర్భంగా వారు ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ప్రభుత్వా సుపత్రిలో పురస్కరించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా దోమ పుట్టరాదు కొట్టరాదు నిర్మూలిద్దాం దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారిద్దాం శుభ్రత ఉంటే ఆరోగ్యం లేకుంటే అనారోగ్యం అనే ఆరోగ్య నినాదాలను ఆశా వర్కర్లు , వైద్య సిబ్బందికి అవగాహన పరుస్తూ, మలేరియా వ్యాధి నివారణ చర్యలను మరియు ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి అనారోగ్యం తమ దరికి చేరదనే విషయాన్ని ప్రజలకు సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల బంగారు రుణాలు మరియు పంట రుణాలు

# వడ్డీ కట్టించుకుని రెన్యూవల్ చేయాలి:ఏపీ రైతు సంఘం

**రాయదుర్గం ఏప్రిల్ 25 సూర్య న్యూస్ :** రాయదుర్గం తహసీల్దార్ కు మరియు యూనియన్ బ్యాంక్ మేనేజర్ కు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గార్లకు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాలను అందజేయడం జరిగింది. రైతుల బంగారు రుణాలు మరియు పంట రుణాలు వడ్డీ కట్టించుకుని రెన్యూవల్ చేయాలని కోరుతూ ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు, సిపిఎం జిల్లా సభ్యులు బి మల్లికార్జున, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం మల్లికార్జున, సీనియర్ నాయకులు నాగరాజు, సిపిఎం నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏ పి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్ రాయుడు మాట్లాడుతూ,జిల్లాలో రైతులు పెట్టుబడి ఖర్చులకు వడ్డీ వ్యాపారస్తుల నుండి అప్పులు చేసి కుటుంబంలో ఉన్న కొద్ది బంగారం బ్యాంకులలో తాకట్టు పెట్టి కష్టపడి పంటలు పండిస్తున్న కష్టానికి తగ్గ ప్రతిఫలం రాకపోగా అప్పులు ఆత్మహత్యలే మిగులుతున్నాయి, పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరిగిపోయినాయి ఎరువులు పురుగుమందులు వ్యవసాయ పరికరాలు పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగిపోయి పెట్టుబడి ఖర్చులు పెరిగాయి పంటలు పండక వచ్చిన కొద్ది పంట కూడా మార్కెట్లో ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,





పెట్టుబడికి వడ్డీ వ్యాపారస్తుల నుండి తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టడానికి కూడా రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో రైతాంగం ఉంది, ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగాన్ని ఆదుకోవాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ మొత్తంలో కరువు మండలాలు ప్రకటించి పంట నష్టపరిహారం ఇన్సూరెన్స్ ప్రకటించపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులలో వున్నారు.గత 20 సంవత్సరాలుగా జిల్లాలో కరువు పరిస్థితుల దృష్ట్యా బంగారు రుణాలు పంట రుణాలు వడ్డీ కట్టించుకుని రెన్యువల్ చేసే పరిస్థితి కొనసాగుతున్నది కానీ ప్రస్తుతం బ్యాంకులలో రైతులు బంగారు రుణాలు తాకట్టు పెట్టి తీసుకున్న రుణాలు అసలు వడ్డీ కట్టి రెన్యువల్ చేసుకోవాలని పై నుండి ఆదేశాలు వచ్చాయని అధికారులు చెప్పడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు ఉన్నారు, అసలు కట్టా లంటే వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉన్నది కావు న రైతులకు నష్టం చేసే అసలు వడ్డీ కట్టమని వచ్చిన ఆదేశాలు రద్దుచేసి పాత పద్ధతిలోనే రెన్యువల్ చేసేవిధంగా ప్రభుత్వం బ్యాం కులకు ఆదేశాలు ఇచ్చి పాత పద్ధతిలోని బంగారు రుణాలు పంట రుణాలు రెన్యువల్ చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాము.

**డిమాండ్స్:-**1.రైతులు బంగారు, పంటరుణాలు వడ్డీ కట్టిం చుకుని రెన్యువల్ చేయాలి 2. పంట రుణాలు రెన్యువల్ దృష్ట్యా బ్యాంకుల వద్ద త్రాగునీరు, నీడ సౌకర్యం కల్పించాలి 3. బ్యాంకులకు వచ్చిన సర్క్యులర్స్ తెలుగులో నోటీస్ బోర్డులో పెట్టాలి 4. ప్రతి రైతుకు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వాలి. 5. పంట రుణాలు మార్టిగేజ్ (తాకట్టు) లేకుండా 5 లక్షల వరకు ఇవ్వాలి.

సూర్య
శనివారం 26 ఏప్రిల్, 2025

నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి సీఎం చంద్రన్న నేతృత్వంలోని

# కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

ఆలయాల్లో పనిచేస్తున్న నాయీబ్రాహ్మణుల జీతాల పెంపు పట్ల హర్షం
ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెల్పిన సంఘ నాయకులు, పెద్దలు

**రాజమహేంద్రవరం (సిటీ) ఏప్రిల్ 25సూర్య న్యూస్:** నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి సీఎం చంద్రన్న నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అని రుజువైందని




ధన్వంతరి నాయీబ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు సుందరపల్లి గోపాలకృష్ణ, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు, హైకోర్టు పూర్వ పిపి, అడ్వకేట్ కొండేటి కనకలింగేశ్వ రరావు, అన్నారు. ఆలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు నెలవారీ భృతిని రూ.20 వేల నుంచి రూ.25 వేలకు పెంచుతూ కూటమిప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం, 44, 6-ఏ కేటగిరీ కింద దేవాలయాలలోని కేశఖండనలో పని చేస్తున్న వారికి వర్తించేలా జీవో జారీ చేయడం అభినందనీయమని అన్నారు. స్థానిక అన్నపూర్ణమ్మ పేటలోని నాయీబ్రాహ్మణ కమ్యూనిటీ హాలులో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. నాయీ బ్రాహ్మణులకు ఉపాయోగపడేలా జీవో ఇచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి, మంత్రి నారా లోకేష్ కి , దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేసారు. విశ్రాంత ఉపాధ్యాయుడు ముంగండి సూర్యనారాయణ, కందికొండ రమేష్, బలగం కిరణ్, చిట్టాబత్తుల వరబాబు, మల్లివలస రాంబాబు, యానాపు మధు, మల్లివలస సత్యనారాయణ, గులిమి దుర్గారావు, బందారు దుర్గారావు, కెళ్ళా రాజు, రాలి పైడిరాజు, రాలి సత్తిరాజు, సంఘ పెద్దలు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి అభివృద్ధి పండుగ తీసుకువచ్చింది

# కూటమి ప్రభుత్వం

6.41కోట్ల రూపాయలతో హుకుంపేట, బొమ్మూరు గ్రామాల్లో అభివృద్ధి
కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేసినరూరల్ ఎమ్మెల్యే గోరంట్ల

**రాజమహేంద్రవరం ఏప్రిల్ 25 సూర్య న్యూస్:** రూరల్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు.







హుకుంపేట పంచాయితీ శాంతిపురం నందు 85 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, చైతన్య నగర్ నందు 60 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, నాగిరెడ్డి నగర్ నందు 9 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, రామకృష్ణ నగర్ నందు 35 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, రామకృష్ణ నగర్, వరలక్ష్మి కాలనీ నందు 1కోటి 39.50 లక్షల రూపాయలతో రెండు వాటర్ ట్యాంకులు మరియు డి.బ్లాక్ నందు 35 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, 20.80 లక్షల రూపాయలతో వెల్నెస్ సెంటర్, 96 లక్షల రూపాయలతో మెయిన్ రోడ్ సీ.సీ డ్రైన్, అలాగే బొమ్మూరు గ్రామంలో మురళి కొండ నందు 80 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, వీరభద్ర నగర్ నందు 23 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, జిఆర్బి రోడ్డు 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, వెంకటగిరి కొండ నందు 5 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, నాయుడుపేట నందు 7 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, జె.ఎల్.బి నగర్ నందు 27 లక్షల రూపాయలతో వాటర్ ట్యాంక్ రెండు గ్రామాలలో మొత్తం కలిపి 6.41 కోట్ల రూపాయలతో పూర్తిచేసిన అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, ఏ.ఎం.సి చైర్మన్ మార్ని వాసుదేవ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామానికి అభివృద్ధి పండుగ తీసుకువచ్చిందని, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న అనేక పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందని అన్నారు. ఈరోజు హుకుంపేట, బొమ్మూరు గ్రామాలలో 6.41 కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తున్నామని, నగరానికి అతి చేరువలో ఉన్న శాంతిపురం నందు కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం వలన ప్రజలు ఇక్కట్లు పడేవారని, ఒక ప్రత్యేక కార్యాచరణతో రోడ్లు, వీధిలైట్లు ఏర్పాటు చేశామని త్వరలో డ్రైనేజీ వ్యవస్థను కూడా నిర్మిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఇంత వేగంగా అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి కారణమైన అధికారులకు అభినందనలు తెలపాలని, ఇంజనీరింగ్, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలవారు సంయుక్తంగా కార్యాచరణ చేయడం వలన ఇంత తొందరగా పనులు పూర్తవుతున్నాయని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గోదావరి నది మనందరికీ చేరువగా ఉన్నప్పటికీ కూడా, కొన్నిచోట్ల త్రాగునీటి కొరత ఉందని జల జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి గోదావరి నీటిని అందించే విధంగా కార్యాచరణ చేస్తున్నామని అన్నారు. డి.బ్లాక్ నందు ప్రధాన సమస్య మెయిన్ డ్రైనేజీ నిర్మాణమని, ప్రజల సహకారంతో ఆక్రమణలు తొలగించి 96 లక్షల రూపాయలతో మెయిన్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేసామని, మరో 20 లక్షల రూపాయలతో కొంతమేర మిగిలి ఉన్న డ్రైనేజీ నిర్మాణాన్ని కూడా పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే మీ అందరికీ చేరువగా ఉండే విధంగా ఇక్కడ వెల్నెస్ సెంటర్ను ప్రారంభించామని, ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ, ఈ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డి.బ్లాక్ నందు టవర్ లైన్ కింద వారికి మరియు ఒడియా పేట వారికి ఇళ్ల స్థలాల విషయంలో గత ప్రభుత్వం అన్యాయం చేసిందని, ఇక్కడ జీవన ఉపాధి చేసుకుంటూ నివసించే వారికి 30 కిలోమీటర్ల దూరంలో పట్టాలు కేటాయించిందని, రాబోయే రోజుల్లో డి.బ్లాక్ లోనే టిట్కో ఇల్లు నిర్మాణం చేసి వారికి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే బొమ్మూరు గ్రామంలో 1కోటి 25 లక్షల రూపాయలతో పనులు పూర్తి చేశామని, దీర్ఘకాలంగా ఉన్న అనేక సమస్యలను గుర్తించి 3.45 కోట్ల రూపాయలతో అంచనాలు సిద్ధం చేశామని, ప్రజల అభీష్టం మేరకు విడతల వారీగా పనులు చేసుకుంటూ ముందుకెళతామని, ఈ ప్రాంతంలో కొంత మంచినీటి సమస్య ఉందని త్వరలోనే సమస్యను పరిష్కరించి ప్రతి ఇంటికి గోదావరి నీటిని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తడి నేలల పరిరక్షణకు చర్యలు చేపట్టండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ఏప్రిల్ 25 సూర్య న్యూస్:** చిత్తడి నేలలను గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వెట్ ల్యాండ్ (చిత్తడి నేలల పరిరక్షణ) కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిఎఫ్ఓ నాగమున్వేశ్వరి, ఆర్డీఓలు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న చిత్తడి నేలల గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని










సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 519 చిత్తడి నేలలను గుర్తించి వాటిని గ్రౌండ్ ట్రూతింగ్ కూడా చేయడం జరిగిందని, ఇందులో 10 అటవీ శాఖ పరిధిలో, ఇతర ప్రాంతాలలో ఉన్న 509 చిత్తడి నేలలను సంబంధిత శాఖల అధికారులు సంరక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ భూముల్లో ఉన్న చిత్తడి భూములను గుర్తించి నోటిఫికేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి సూచించిన ప్రొఫార్మాలో వివరాలు నింపి పంపాలని ఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు.

# ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో పాల్గొన్న మాజ యం పి సూళ్లూరుపేట
తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రమణ్యం

**సూళ్లూరుపేట ఏప్రిల్ 25 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయం నందు స్థానిక శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో పాల్గొని



ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి సమస్యలను పరిష్కరించారు. ప్రతి బుధవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఇకనుంచి శుక్రవారం జరుగుతుందని సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఉన్నా ఆరు మండలాలలో ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకుని రావాలని ఎమ్మెల్యే తెలియజేశారు. అనంతరం సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఉన్న పార్టీ కార్యకర్తలతో కలిసి నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై ఆరా తీశారు. పై కార్యక్రమంలోసూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకు తోట రమేష్, సూళ్లూరుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొళ్ళు శంకరయ్య ,బొమ్మన శ్రీధర్,వచ్చ మాధవ నాయుడు, తడ జడ్పీటీసీ సభ్యురాలు ఇందుమతి కార్తికేయ,%శా+% కిషోర్,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన

# భారతీయులకు నివాళులు

- వైఎస్ఆర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ కృష్ణమోహన్.

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 25 సూర్య న్యూస్:** జమ్మూ కాశ్మీర్ లోని భారతీయ పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో మృతి చెందిన వారికి వైకాపా జిల్లా మహిళా



అధ్యక్షురాలు శశికళ కృష్ణమోహన్ ఘనంగా నివాళులు అర్పిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సంద ర్భంగా సూర్య వెలుగు ప్రతినిధితో ఫోన్ లైన్ సంభాషణలో మాట్లాడుతూ భారతీయ పర్యాటకులపై తీవ్రవాదుల దాడి అమానుషమని వారి దురహంకార చర్యను తాను ఖండిస్తున్నానని, జరిగిన ఉగ్రవాద దాడి హేయమైన చర్యగా భావిస్తూ కాల్పుల్లో గాయాలపాయలైన వారిని సైతం ఆమె త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఈ ఉగ్రవాది దాడిని ఖండిస్తూ తీసుకున్న చర్యలను ఆమె హర్షించారు. అంతేకాకుండా ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారికి కేంద్ర ప్రభుత్వం ఎక్స్గ్రేషియాలో ప్రకటించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు మునుముందు జరగకుండా దేశ సరిహద్దుల్లో మరింత పకడ్బందీ ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు.

# ప్రతిభ చాటిన విద్యార్థులకు సత్కారం



**మాచర్ల ఏప్రిల్ 25 సూర్య న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల హెచ్ఎం అయ్యప్ప రెడ్డి, హారిణి తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 100 శాతం ఉత్తీర్ణత కు సహకరించిన ఉపాధ్యాయులను అభినందించారు. కంభంపాటి రమ్యశ్రీ 590 మార్కులు, జి ప్రవల్లిక 588 మార్కులు, బాల్లం శత రెడ్డి 584 మార్కులు, శ్రీకాంత్ రెడ్డి 581 మార్కులు, శివ సత్య మోహన్ 578 మార్కులు, సింధు శ్రీ 576 మార్కులు సాధించినట్లు ఆమె వివరించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపి విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

# ఉగ్రవాదులకు గుణపాఠం చెప్పాలి

- ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 25 సూర్య న్యూస్:** పహల్గాంలో పర్యాటకుల పై ఉగ్రదాడి పిరికిపంద చర్య అని ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం లో నిర్వహించిన విలేఖర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ



దాడిలో చనిపోయిన కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఉగ్రవాదు లకు తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటువంటి దాడులను నివారించడానికి కేంద్ర ప్రభుత్వం తీవ్రవాదుల కట్టడి , పర్యాటకుల పరిరక్షణ కొరకు మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మన్న, గోవింద్,మల్లికార్జున,వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## టెయిల్పాండ్ ప్రాజెక్టుకు కొత్త ఇన్‌ఛార్జిగా వి. నాగరాజు

**రెంటచింతల ఏప్రిల్ 25 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని సత్రశాలలో ఉన్న నాగార్జునసాగర్ టెయిల్పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు నూతన ఇన్‌ఛార్జిగా వి. నాగరాజు నియమితులయ్యారు. శ్రీశైలం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ (సీఈ) కాంతారావు శుక్రవారం ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఈ బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్ఈ కె. వెంకటరమణ వ్యక్తిగత కారణాలతో సెలవుపై వెళ్లడంతో ఈ నియామకం అవసరమైంది. వి. నాగరాజు ఇప్పటివరకు ఎలక్ట్రికల్ డీఈగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయనకు ఈ కొత్త పదవిలో నియామకంతో ప్రాజెక్టు నిర్వహణలో సమర్థత పెరిగే అవకాశం ఉంది.

కోడిపందాలు నిర్వహిస్తున్న వారిపై

# పోలీసులు దాడులు

26 మంది రాయుళ్లు అరెస్టు

**తూర్పుగోదావరి/ కోరుకొండ ఏప్రిల్ 25సూర్య న్యూస్** జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఉత్తర్వుల మేరకు నార్త్ జోన్ డీఎస్పీ వై శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్టేషన్ పరిధిలో గుట్టుగా



కోడిపందాలు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు దాడులు నిర్వహించి అరెస్టు చేసిన సంఘటన కోరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు కోడి పం దాలు నిర్వహిస్తు న్న ట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తూర్పుగోదావరి జిల్లా స్పెషల్ పార్టీ వారికి, రాబడిన సమాచారం మేరకు మధురపూడి గ్రామ శివారు కోడిపందేములు ఆడుతున్న వారిపై సంయుక్తంగా దాడి చేసి 26 మందిని అదుపులో తీసుకొన్నారు. 96,770/- రూ 25 సెల్ ఫోన్లు,3 కార్స్, 20 బైక్స్ సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదేవిధంగా కోరుకొండ మండలంలో వివిధ గ్రామల పరిధిలోపేకాట ,కోడిపందేములు ఆడుతున్న వారిపై సమాచారం ఇచ్చిన వారి ఆచూకీ గోప్యంగా ఉంచుతూ సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడుతుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతులకు సంతాపం తెలియచేస్తూ కొవ్వొత్తుల ర్యాలీ మానవహారం

జమ్ము కాశ్మీర్ లో బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై జరిగిన దాడిని ముక్త కంఠంతో ఖండిస్తున్నా:శాసనసభ్యులు బత్తుల బలరాం

**తూర్పుగోదావరి /సీతానగరం ఏప్రిల్ 25సూర్య న్యూస్:** జమ్మూ కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ మృతులకు సం తాపం తెలియజేయా లని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ పిలుపు మే రకు నేడు సీతా నగరం జనసేన పార్టీ కార్యాలయం వద్ద నుండి బస్సు స్టాండ్ సెంటర్ వరకు కొవ్వొత్తులు వెలిగించి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ భారీ ర్యాలీ చేయడం జరిగింది. అనంతరం సీతానగరం సెంటర్ వద్ద మానవహారం ఏర్పడి ఘటనలో మృతి చెందిన వారికి నివాళులు అర్పిస్తూ పాకిస్తాన్ తీవ్రవాదం నశించాలి భారత్ మాతాకీ జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యాటకులపై







ఉగ్రవాదులు చేసిన దాడి హేయమైనదని స్పష్టం చేశారు. ఈ ఘటన పట్ల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తీవ్ర మనోవేదనకుగురయ్యారన్నారు. ఈ ఘటన కారకులను కఠినంగా శిక్షించి బలమైన పాఠం చెప్పాలన్నారు. బాధిత కుటుంబాల వేదన కలచి వేస్తోందని, మరోసారి ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, జనసైనికులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.